APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ | ఆదివారం | 26 జులై 2026 | సంపుటి : 17 | సంచిక : 314 | పేజీలు : 12 | వెల : 5/-




హెచ్-1బీ వీసాలపై ట్రంప్ యంత్రాంగం అక్కసు

2లో

# రాజీ..నామా!

- జంతర్‌మంతర్ ఆందోళనకు ముగింపు
- కేంద్రమంత్రులతో సిజెపి ప్రతిథుల చర్చలు ఫలప్రదం
- విద్యార్థులపై దేశవ్యాప్త కేసుల ఎత్తివేతకు అంగీకారం
- భవిష్యత్‌లో ఎలాంటి కేసులతో విద్యార్థులను వేధించమని హామీ
- ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు కోటి పరిహారం డిమాండ్



**న్యూఢిల్లీ, నీలగిరివార్త :**

జంతర్ మంతర్ ఆందోళన ముగిసింది. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో సిజెపి చేపట్టిన ఆందోళన ముగించారు. కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, జితేంద్రసింగ్‌లతో తాజా సమావేశం అనంతరం కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ప్రతినిధులు తమ ఆందోళనను విరమిస్తున్నామని ప్రకటించారు. జంతర్‌మంతర్ నుంచి విద్యార్థులు, యువత తిరిగి వెళ్లాలని కోరారు. మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో తమకు తొలి విజయం దక్కిందని అన్నారు. నిరసనల సందర్భంగా విద్యార్థులపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లను ఎత్తేసేందుకు కేంద్రం అంగీకరించిందని అన్నారు. నీట్ పేపర్ లీక్ బాధిత కుటుంబాలకు రూ.1 కోటి పరిహారం ఇవ్వాలన్న డిమాండ్‌కు కేంద్రం సానుకూలంగా స్పందించిందని అన్నారు. తాము ఆశించిన చర్యలను కేంద్రం త్వరిత గతిన తీసుకుంటుందన్న విశ్వాసంతో ఆందోళనను విరమిస్తున్నామని అన్నారు. వ్యవహారానికి బాధ్యత వహిస్తూ ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్న ప్రధాన డిమాండ్ నెరవేరడంతోపాటు, మిగతా వాటినీ నెరవేర్చేందుకు కేంద్రం అంగీకరించిన నేపథ్యంలో నిరసనలు విరమిస్తున్నట్లు సీజేపీ ప్రకటించింది. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసిన అనంతరం కేంద్రంతో సీజేపీ నేతలు మరోసారి చర్చలు జరిపారు. అనంతరం కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్‌తో కలిసి సీజేపీ ప్రతినిధులు మీడియాతో మాట్లాడారు. నిరసనకారులపై నమోదైన కేసులను కొట్టివేయాలని కేంద్రాన్ని కోరినట్లు తెలిపారు. కేవలం ఢిల్లీలోనే

మిగతా 2వ పేజీలో...




## అధికారంలో ఉన్నవారి కంటే ప్రజాశక్తి ఎప్పుడూ గొప్పదే

**ధర్మేంద్ర రాజీనామాపై కెటిఆర్ పోస్ట్**

**హైదరాబాద్, నీలగిరివార్త :**

యావత్ దేశాన్ని కుదిపేసిన నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై సీజీపీ కాక్రోచ్ జనతా పార్టీతోపాటు విద్యార్థుల ఆందోళనలు చేపట్టిన నేపథ్యంలో వారి డిమాండ్ల మేరకు ధర్మేంద్ర ప్రధాన్ తన కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. తమ మూడు డిమాండ్లు నెరవేరడంతో ఆందోళన విరమిస్తున్నట్టు సీజీపీ ప్రకటించింది. ఈ మేరకు కేంద్రం సీజీపీ నేతలను చర్చలకుకూడా ఆహ్వానించింది. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. అధికారంలో ఉన్నవారి కంటే ప్రజల శక్తి ఎప్పుడూ గొప్పది. జెన్ జి ఎక్స్ ఖాతాలో ట్వీట్ చేశారు. ఢిల్లీలో విద్యార్థులు, యువతపై కేంద్ర ప్రభుత్వం చేసిన దాష్టీకానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద శుక్రవారం నిర్వహించిన భారీ నిరసన కార్యక్రమానికి మహానగరంతో పాటు రాష్ట్ర నలుమూలల నుంచి వేలాది

మిగతా 2వ పేజీలో...



## నీట్ ఆందోళనతో దిగివచ్చిన ప్రధాన్

- కేంద్రమంత్రి పదవికి రాజీనామా
- దేశ వ్యతిరేక శక్తులకు అవకాశం ఇవ్వరాదనే నిర్ణయం
- ప్రహ్లాద్ జోషికి విద్యాశాఖ అప్పగింత

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :**

నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు. శనివారం ఆయన తన రాజీనామా లేఖను ప్రధాని నరేంద్రమోడీకి పంపారు. యువత, కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) నిరసనలకు కేంద్ర మంత్రి దిగొచ్చారు. ఈ విషయాన్ని ఆయన ఎక్స్‌వేదికగా పోస్ట్ చేశారు. తన రాజీనామా లేఖలో ఆయన మాట్లాడుతూ.. గత నాలుగు దశాబ్దాలుగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యా సంస్కరణలోకి పనిచేస్తున్నామని తెలిపారు. దేశ యువత ఆకాంక్షలను

మిగతా 2వ పేజీలో...

## విద్యార్థులే నిజమైన దేశభక్తులు

- ఉద్యమించిన విద్యార్థులకు హ్యాట్సాఫ్
- కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్, ప్రియాంక హర్షం



**న్యూఢిల్లీ, నీలగిరివార్త :**

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ స్పందించారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా ఉద్యమించిన విద్యార్థులకు హ్యాట్సాఫ్ చెబుతూ, వారే నిజమైన దేశభక్తులని కొనియాడారు. విద్యార్థులు తమ హక్కుల కోసం, పారదర్శకమైన విద్యా వ్యవస్థ కోసం చేసిన పోరాటం దేశ ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిదర్శనమని రాహుల్ పేర్కొన్నారు. వారి ఐక్యత, పట్టుదల చూస్తే గర్వంగా ఉందని అన్నారు. ఈ పరిణామం విద్యా రంగంలో సంస్కరణలకు దారితీస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 'విద్యార్థులపై ఎవరైతే దాడి చేసి, వారిని కొట్టి, వారిపై కాల్పులు జరిపారో, వారందరికీ శిక్ష పడాల్సిందే. ఈ విషయాన్ని ప్రభుత్వానికి మరోసారి గుర్తు చేస్తున్నాను' అని రాహుల్ పేర్కొన్నారు. అలాగే, దేశ విద్యార్థుల గౌరవం, వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని భారత ప్రధాన మంత్రి దాడులకు గురైన విద్యార్థులకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థుల ఆకాంక్షలను గౌరవిస్తూ ప్రభుత్వం విద్యా వ్యవస్థను మరింత పారదర్శకంగా, బాధ్యతాయుతంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలని రాహుల్ గాంధీ సూచించారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్

మిగతా 2వ పేజీలో...




## చట్టసభల వయోపరిమితి 21 ఏళ్లకు తగ్గించాలి

- అప్పడే యువతకు రాజకీయ అవకాశాలు వస్తాయి
- తెలంగాణ అసెంబ్లీలో ఈ మేరకు తీర్మానం చేస్తాం
- కాంగ్రెస్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీలో సిఎం రేవంత్

**హైదరాబాద్, నీలగిరివార్త :**

చట్టసభలకు పోటీ చేసే వయసును 21 ఏళ్లకు తగ్గించాలని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపుతామన్నారు. యువత రాజకీయాల్లోకి రావాలని, అప్పుడే నీతిమంతమైన రాజకీయాలు సాగుతాయని అన్నారు. దేశంలో అధికారంలో వారు భాగస్వాములు కావాల్సి ఉందన్నారు. నీట్ పశ్నపత్రాల లీకేజీకి వ్యతిరేకంగా ఢిల్లీలో ఆందోళన చేపట్టిన విద్యార్థులపై జరిగిన దాడిని నిరసిస్తూ హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్డులో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ నేతృత్వంలో పీపుల్స్ ప్లాజా నుంచి ఇందిరాగాంధీ విగ్రహం వరకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. కొన్ని దేశాల్లో అమల్లో ఉన్న విధంగా భారత్‌లోనూ 21 ఏళ్లకే ఎంపీలు, ఎమ్మెల్యేలుగా పోటీచేసే అవకాశం రావాలన్నారు. రాహుల్ ప్రధాని అయితే.. చట్ట సభలకు పోటీ చేసే వయసు 21 ఏళ్లకు తగ్గుతుందన్నారు. దేశంలో 30శాతం ఉన్న యువత చట్టసభలకు వెళ్లాలని ఆకాంక్షించారు. విద్యార్థుల పోరాటం ఫలితంగానే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారని అన్నారు. విద్యార్థులపై

మిగతా 2వ పేజీలో...

## రియల్ ఎస్టేట్ రంగంపై గోబెల్స్ ప్రచారం

- రెండున్నరేళ్లలో దాదాపు 40 శాతం వృద్ధి
- త్వరలో మూసీ సుందరీకరణకు టెండర్లు
- రియల్ ఎస్టేట్, పేదల ఇళ్లకు ప్రాధాన్యత
- రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి



**హైదరాబాద్, నీలగిరివార్త :**

రాష్ట్రంలో ముఖ్యంగా హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ రంగం కుదేలైందని కొంతమంది ఉద్దేశపూర్వకంగా గోబెల్స్ ప్రచారం సాగిస్తున్నారని దీనిలో ఏమాత్రం నిజం లేదని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ , సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఈ విషయంలో స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ శాఖ మంత్రిగా స్పష్టమైన ఆధారాలు, వివరాలు ఉన్నాయని అందువలన అటువంటి ప్రచారాలను నమ్మాల్సిన అవసరం లేదని అన్నారు. శనివారం నాడు నగరంలో జరిగిన ఒక కార్యక్రమంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాల ప్రజా ప్రభుత్వ పాలనలో సుమారు 15 నుంచి 20 శాతం రియల్ ఎస్టేట్ అభివృద్ధి జరిగిందని , 40 శాతం వరకు ప్లాట్ల విక్రయాలు వృద్ధిచెందాయని అన్నారు. గడచిన పదేళ్లతో పోలిస్తే ఈ రెండున్నర ఏళ్లలో రెసిడెన్షియల్ మార్కెట్ విశేషంగా పెరిగిందని, దీనికి సంబంధించి తమ స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ శాఖలో పెరిగిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ల సంఖ్యనే నిదర్శనమన్నారు. రియల్ ఎస్టేట్ పడిపోయిందని కొంతమంది పనిగట్టుకొని ఈ ప్రభుత్వంపై బురద చల్లేందుకు ఈ గోబెల్స్ ప్రచారం సాగిస్తున్నారని వాటిని పట్టించుకోవద్దని మంత్రి అన్నారు. 2004 నుంచి 2014 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నాటి కాంగ్రెస్

మిగతా 2వ పేజీలో...



నా దీక్షనే అనుమానిస్తారా?

2లో



## అబద్ధాలతో ఆగమవుతున్న కడియం

- నాడు కాళేశ్వరాన్ని పొగిడి ఇప్పుడు విమర్శలా
- దేవాదులకు అసలు వినాశకర్త శ్రీహరే
- మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య

**జనగామ, నీలగిరివార్త :**

ఆనాడు కాళేశ్వరం ప్రాజెక్టును ఇంజనీరింగ్ అద్భుతం, వరప్రదాయని, మానస పుత్రిక అని పొగిడిన కడియం శ్రీహరి, నేడు మాటమార్చి కాళేశ్వరం కాదని కూలేశ్వరం అనడం ఆయన నైజానికి నిదర్శనమని మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య విమర్శించారు. దేవాదులకు కడియం సృష్టికర్త కాదని, వినాశక కర్త అని ధ్వజమెత్తారు. స్టేషన్ ఘనపూర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య

మిగతా 2వ పేజీలో...

## రాయలసీమను రత్నాలసీమగా మారుస్తా

- వేదవతిని త్వరగా పూర్తి చేసి లిఫ్ట్ చేస్తాం
- జొన్నగిరి స్వర్ణగిరిగా మారుస్తాం
- రాయలసీమ స్టీల్స్‌తో యువతకు ఉపాధి కల్పిస్తా
- కర్నూలు పర్యటనలో సిఎం చంద్రబాబు హామీ



**కర్నూలు, నీలగిరివార్త :**

కర్నూలు జిల్లా పర్యటనలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, రాయలసీమ ప్రగతి, తీవ్రమవుతున్న ఆర్థిక, నీటి సంక్షోభాలపై ఆయన సుదీర్ఘంగా మాట్లాడారు. రాయలసీమను 'రత్నాల సీమ'గా మారుస్తామని సీఎం ఆకాంక్షించారు. వేదవతి ప్రాజెక్టును త్వరలోనే పూర్తి చేసి, హంద్రీ-నీవా నుంచి నీటిని లిఫ్ట్ చేస్తామని హామీ ఇచ్చారు. జొన్నగిరి గోల్డ్ మైనింగ్‌తో దానికి 'స్వర్ణగిరి'గా పేరు మార్చామని, 2028 మార్చి నాటికి 'రాయలసీమ స్టీల్స్' అందుబాటులోకి తెస్తామని తెలిపారు. పుట్టపర్తి కేంద్రంగా యుద్ధ విమానాల తయారీ పరిశ్రమను తీసుకొస్తామని, అలాగే రాయలసీమను రూ. లక్ష కోట్లతో 'హార్టికల్చర్ హబ్'గా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. ఈ ఏడాది పోలవరం పనులు పూర్తి చేసి, 2027 మార్చి నాటికి జాతికి అంకితం చేస్తామని స్పష్టం చేశారు. ఇరాన్ యుద్ధ పరిణామాల వల్ల గ్యాస్, పెట్రోల్ సరఫరా తగ్గి రాష్ట్ర ఆదాయం పడిపోయిందని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం 51 శాతం తగ్గడం వల్ల భూగర్భ జలాలు దారుణంగా పడిపోయాయని చెప్పారు. అందుకే ఈ ఏడాది రైతులు వరి పంట వేయవద్దని, ఆరుతడి పంటలు, పండ్లు,

మిగతా 2వ పేజీలో...

## హెచ్-1బీ వీసాలపై ట్రంప్ యంత్రాంగం అక్కసు

- మూడేళ్ల పాటు వీసాలు నిలిపివేసే బిల్లుకు ప్రతిపాదన
- సెనెట్‌లో బిల్లు పెట్టిన రిపబ్లికన్ పార్టీ సభ్యుడు టిమ్ షీహీ




**న్యూఢిల్లీ, నీలగిరివార్త :** హెచ్-1బీ వీసాలపై ట్రంప్ యంత్రాంగం విధిస్తోన్న ఆంక్షలతో సతమతమవుతున్న భారతీయులను.. ఇప్పుడు మరో బిల్లు ఆందోళనకు గురిచేస్తోంది. రిపబ్లికన్ పార్టీ సభ్యుడు టిమ్ షీహీ సెనెట్‌లో ప్రవేశపెట్టిన బిల్లులో.. కొత్త హెచ్-1బీ వీసాల జారీని మూడు సంవత్సరాల పాటు నిలిపివేయాలని ప్రతిపాదించారు. అలాగే ట్రంప్ యంత్రాంగం విధించిన లక్ష డాలర్ల ఫీజును చట్టబద్ధం చేయాలని పేర్కొన్నారు. అమెరికన్ కార్మికుల హక్కులకు భంగం కలిగించేలా ఉన్న వీసాలను జారీ చేయకూదని కోరారు. 'ఎండ్ హెచ్-1బీ వీసా యాక్ట్' పేరిట ప్రవేశపెట్టిన బిల్లులో ఈ ప్రతిపాదనలు చేశారు. కొన్ని ప్రత్యేక పోస్టులను నిపుణులైన విదేశీయులతో భర్తీ చేసేందుకు ఈ హెచ్-1బీ ప్రోగ్రామ్‌ను తీసుకువచ్చారు. అంతే గానీ అర్హత ఉండి కష్టపడి పనిచేసే అమెరికన్ల స్థానంలో తక్కువ వేతనాలకు లభ్యమయ్యే విదేశీ శ్రామికులతో భర్తీ చేయడానికి కాదు. నేను తీసుకువచ్చిన బిల్లు హెచ్-1బీ ప్రోగ్రామ్ అసలు ఉద్దేశాన్ని నెరవేర్చేందుకు ఉపయోగపడుతుంది. అందులోని లొసుగుల్ని ఉపయోగించుకోకుండా నివారిస్తుందని పేర్కొన్నారు. అందుకోసం మూడేళ్ల పాటు వీసా జారీని నిలిపివేసి, కఠిన నిబంధనలతో మళ్లీ కొత్తగా ఈ ప్రోగ్రామ్‌ను తీసుకురావాలని కోరారు. కొన్ని నెలల క్రితం రిపబ్లికన్ కాంగ్రెస్ సభ్యుడు ఎలీ క్రేన్ ప్రతినిధుల సభలో ఈ బిల్లును ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఏటా ఇస్తున్న 85,000 వీసాలను తగ్గించాలని.. లాటరీ విధానం కాకుండా అత్యధిక జీతం ఇచ్చే వారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వాలని.. హెచ్-1బీ వీసాదారులు భార్యాపిల్లలను అమెరికాకు తీసుకురావడంపై నిషేధం విధించాలనే ప్రతిపాదనలు ఈ బిల్లులో ఉన్నాయి. అయితే ఇది ఉభయసభల్లో ఆమోదం పొందిన తరవాతనే బిల్లుగా మారనుంది.

# నా దీక్షనే అనుమానిస్తారా?

## కేంద్రంతో లాలూచీ పడతాననుకున్నారా?.. విమర్శలపై సోనమ్ వాంగ్‌చుక్ ఘాటు స్పందన



**న్యూఢిల్లీ, నీలగిరివార్త :** దాదాపు 26 రోజుల పాటు నిరాహార దీక్ష చేసిన సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ ఇటీవల కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్ సమక్షంలో దీక్షను విరమించారు. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనే డిమాండ్ నెరవేరకపోయినా తాను ఎందుకు నిరాహార దీక్ష విరమించాల్సి వచ్చిందో తాజాగా సోనమ్ వివరించారు. ప్రభుత్వంతో ఎలాంటి రహస్య ఒప్పందమూ చేసుకోలేదని, నిరసనకారుల భద్రత కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఢిల్లీలో నిరసన తెలుపుతున్న విద్యార్థులు, యువతపై హింసాత్మక చర్యలు జరిగే అవకాశం ఉందన్న ఆందోళన తనకు కలిగిందని వాంగ్‌చుక్ పేర్కొన్నారు. గతంలో లడఖ్‌లో జరిగిన పోలీసు చర్యల మాదిరిగా పరిస్థితి మారకూడదనే ఉద్దేశంతో ఉపవాసాన్ని ముగించాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. అలాగే, కేంద్ర ప్రభుత్వం నుంచి కొన్ని అంశాలపై లిఖితపూర్వక హామీ లభించిందని ఆయన తెలిపారు. శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసిన వారిపై ప్రతీకార చర్యలు ఉండవని, వారి సమస్యలపై చర్చ కొనసాగుతుందని ప్రభుత్వం హామీ ఇచ్చిందని వాంగ్‌చుక్ పేర్కొన్నారు. అయితే, దీక్ష విరమించడం అంటే ఉద్యమం ముగిసినట్లు కాదని స్పష్టం చేశారు. కాగా, జంతర్ మంతర్‌లో నిరసన చేపడుతున్న సీజేపీ నేతలు మాత్రం తమ ఆందోళన కొనసాగుతుందని ప్రకటించారు. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకు ఉద్యమం ఆగదని వారు వెల్లడించారు. పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ 26 రోజులు చేసిన నిరాహార దీక్షను కేంద్రమంత్రుల సమక్షంలో విరమించిన నేపథ్యంలో.. డీల్ కుదిరిందంటూ ఆయనపై పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. వీటిని ఆయన తీవ్రంగా ఖండించారు. 'నేను చేసిన దీక్ష ఎంత స్వచ్ఛమైందో నిరూపించుకునేందుకు సర్టిఫికెట్ కావాలా.. అని ప్రశ్నించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో వీడియో విడుదల చేశారు. అలాగే విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయకుండానే దీక్ష విరమించడంపైనా స్పందించారు. దీక్ష విరమించినప్పటి నుంచి చాలా మంది నాకు ఫోన్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో పోస్టులు చూపిస్తూ.. మీపై పలు సందేహాలు వస్తున్నాయని చెప్తున్నారు. కేంద్రమంత్రుల సమక్షంలోనే ఎందుకు దీక్ష విరమించారు..? ఏం ఒప్పందం జరిగింది..? అని అడుగుతున్నారు. నేను నిరాహార దీక్ష ఎంత పవిత్రంగా చేశానో ఎవరి నుంచైనా సర్టిఫికెట్ తీసుకోవాలా..? ఇలా బేరాలు కుదుర్చుకోవాల్సి వస్తే.. ఎవరైనా 26 రోజులు ఆకలితో ఉంటారా..? ఢిల్లీ ఎండలో రోడ్డు పక్కన కూర్చునే బదులు.. ఏసీ గదిలో కూర్చొని డీల్ చేసుకోలేనా' అని తనపై వస్తోన్న విమర్శలకు వాంగ్‌చుక్ కౌంటర్ ఇచ్చారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా అనేది కచ్చితంగా ముఖ్యమైన విషయం. అయితే నిరసనకారులపై ఎలాంటి చట్టపరమైన చర్యలు తీసుకోకుండా నిరోధించడమే నాకు ప్రాధాన్య అంశంగా అనిపించింది. అందుకే కేంద్రంతో చర్చల సమయంలో రాజీనామా గురించి నేను డిమాండ్ చేయలేదు. రాజీనామాను వ్యక్తిగతంగా ప్రస్తావించాల్సిన అవసరం ఉందని అనుకోవడం లేదు. దీన్ని కేంద్రం పెద్ద విషయంగా భావించడం లేదు. రాజీనామా అంశాన్ని నిరాకరించడం వల్ల అపారనష్టాన్ని చవిచూస్తోంది. దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ ప్రతిష్ఠ దిగజారుతోంది. ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు. రాజీనామా విషయంలో ఎటూ తేల్చకుండా కేంద్రం ఎక్కువ కాలం నాన్చలేదు. కొన్నిరోజుల్లో మంత్రి రాజీనామా సమర్పిస్తారని నాకు తెలుసు. అందుకే ఆ విషయంలో నేను మరీ ఎక్కువ ఒత్తిడి చేయలేదు' అని వాంగ్‌చుక్ వివరించారు. దీక్ష కొనసాగిస్తున్న సమయంలో.. ఢిల్లీ హైకోర్టు ఆదేశాల మేరకు సోనమ్ వాంగ్‌చుక్‌ను జంతర్‌మంతర్ నుంచి సఫ్దర్‌జంగ్ ఆసుపత్రికి తరలించారు. అక్కడి పరిస్థితులపై తాజాగా వాంగ్‌చుక్ స్పందించారు. ఆ ఆసుపత్రి జైలులా అనిపించింది. ఒక ఖైదీ కంటే తీవ్రంగా పరిగణించారు. చుట్టూ ఆంక్షలే. నేను నా గది నుంచి కూడా రాలేకపోయా. ఎవరిని కలవడానికి అనుమతించలేదు. ముగ్గురు బంధువులను మాత్రం నావద్దకు రానిచ్చారు అంటూ వీడియో సందేశంలో పేర్కొన్నారు. ఆయన భార్య గీతాంజలి ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ వేయడంతో.. అక్కడి నుంచి మేదాంత ఆసుపత్రికి తరలించిన విషయం తెలిసిందే.

## రియల్ ఎస్టేట్ రంగంపై గోబెల్స్ ప్రచారం

.. మొదటిపేజీ తరువాయి



ముఖ్యమంత్రుల చొరవ కారణంగానే హైదరాబాద్ ఒక రోల్ మోడల్‌గా రూపొందిందని, వారి దూరదృష్టి వల్లే ఓఆర్ఆర్, అంతర్జాతీయ విమానాశ్రయం, ఐటి సెక్టార్ తదితరాలు 360 డిగ్రీల కోణంలో అభివృద్ధి చెందాయని వివరించారు. అందువల్లే హైదరాబాద్ ఇప్పుడు దేశంలోనే గాక ప్రపంచంలోనే అందరి దృష్టిని ఆకర్షిస్తోందని, ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలసి దావోస్ వెళ్లినపుడు అక్కడ కూడా అధికశాతం పారిశ్రామిక వేత్తలు హైదరాబాద్ లో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపుతున్నారన్నారు. హైదరాబాద్ నగరం పెట్టుబడులకు గమ్యస్థానం అవుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూరదృష్టితో ప్రణాళికా బద్ధంగా హైదరాబాద్ నగరాభివృద్ధికి చర్యలు చేపట్టారు. 7వేల కోట్లతో చేపడుతున్న మూసీ ప్రాజెక్ట్ సుందరీకరణ పట్టాలెక్కనుందని మంత్రి పొంగులేటి తెలిపారు. 28 కిలోమీటర్ల తొలి విడత అభివృద్ధికి వారం పది రోజుల్లో టెండర్లు పిలవబోతున్నామని చెప్పారు. అదేవిధంగా పాత బస్తీ తదితరాలను కలుపుతూ రెండవ విడతగా 76 కిలోమీటర్ల మేర 24వేల కోట్లరూపాయిల ఖర్చుతో మెట్రో విస్తరణ కార్యక్రమం ప్రారంభం కానుందని తెలిపారు. ఇవేగాక ట్రిబుల్ ఆర్ నుంచి ఓఆర్ఆర్ కలుపుతూ రేడియల్ రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధమవుతున్నాయని తెలిపారు. ప్రపంచంలోనే సుందరనగరమైన హైదరాబాద్‌ను రియల్ ఎస్టేట్ రంగం పక్షాన కూడా మరింత అభివృద్ధి చెందడానికి రియల్ ఎస్టేట్ రంగ ప్రతినిధులు సహకారం అవసరమని, ప్రజలకు నమ్మకంగా, సకాలంలో ప్లాట్లను అందించి వారి అభిమానాన్ని చూరగొనాలని మంత్రి హితవు పలికారు. రాష్ట్రంలో భూముల భద్రత, భరోసా కల్పించేందుకు భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని, వీటిలో కొన్ని చిన్న చిన్న సమస్యలను సాఫ్ట్ వేర్ పరంగా 15-20 రోజుల్లో సరిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. కేవలం రియల్ ఎస్టేట్ రంగం కోసమే గాకుండా పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందించేందుకు క్యూర్ పరిధిలో తొలివిడతగా లక్ష ఇందిరమ్మ ఇళ్లు అందించేందుకు నిర్ణయించామని, దీని తర్వాత దఫదఫాలు ఇళ్ల మంజూరు ఉంటుందని చెప్పారు. ప్రజలకు ఇళ్ల నిర్మాణానికి 2-3 లక్షల చదరపు అడుగుల స్థల సేకరణకు ప్రయత్నిస్తున్నామని చెబుతూ రియల్ ఎస్టేట్ రంగ ప్రతినిధుల కోరిక మేరకు ఫాస్ట్ ట్రాక్ సౌకర్యాన్ని కల్పించేందుకు ప్రయత్నిస్తామని మంత్రి పొంగులేటి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రఘురామ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాజీ..నామా!

.. మొదటిపేజీ తరువాయి



కాకుండా దేశవ్యాప్తంగా నమోదైన కేసులను కొట్టివేయాలని కోరినట్లు చెప్పారు. నాలుగు రోజుల్లో కేసులు విత్‌డ్రా చేస్తామని కేంద్రం హామీ ఇచ్చింది. భవిష్యత్‌లోనూ కేసులతో వేధించబోమని స్పష్టత ఇచ్చింది. నీట్ లీక్ వల్ల ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు పరిహారం ఇచ్చేందుకు, విద్యావ్యవస్థలో సమూల మార్పులకు కేంద్రం అంగీకరించిందని తెలిపారు. నిరసనకారులపై పెట్టిన కేసులు ఎత్తివేసేందుకు అంగీకరించినట్లు కేంద్ర మంత్రి జేపీ నడ్డా తెలిపారు. ఢిల్లీ, భాజపా పాలిత రాష్ట్రాల్లో పెట్టిన కేసులను ఎత్తివేస్తామన్నారు. విద్యావ్యవస్థ, పరీక్షల్లో సమూల మార్పులు చేస్తామని ఇప్పటికే చెప్పాం. భవిష్యత్‌లో ఎవరినీ కేసులతో వేధించబోము. ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు అండగా ఉంటాం' అని జేపీ నడ్డా మీడియా ఎదుట హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఆందోళన విరమిస్తున్నట్లు సీజేపీ ప్రతినిధులు ప్రకటించారు. ఆందోళనకారులు క్షేమంగా ఇళ్లకు చేరుకోవాలని కోరారు. సీజేపీ ప్రతినిధులతో కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్న కేంద్ర మంత్రి జేపీ నడ్డా వారితో సుదీర్ఘంగా చర్చించామని అన్నారు. నీట్ ఆందోళనల్లో పాల్గొన్న విద్యార్థులపై కేసులు ఎత్తేస్తామని చెప్పారు. ఆత్మహత్య చేసుకున్న విద్యార్థులకు నిబంధనలకు లోబడి పరిహారం ఇస్తామని చెప్పారు. కేంద్ర మంత్రి పదవికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై చేయడంపై సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే స్పందించారు. జంతర్ మంతర్ వేదికగా ఆయన మాట్లాడుతూ బొద్దింకల సత్తా అందరికీ తెలిసొచ్చిందని అన్నారు. నీట్ పేపర్ లీక్ బాధితులకు న్యాయం దక్కిందని వ్యాఖ్యానించారు. బొద్దింకలు ఒకసారి వస్తే వెళ్లగొట్టడం సాధ్యం కాదని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ఇది విద్యార్థుల విజయమని అన్నారు. తమని తాము బాద్షాలుగా భావిస్తున్న వారిని దారిలోకి తేవాల్సిన అవసరం ఉందని అన్నారు. యువత ఓట్లతోనే వారు నేడు అధికారంలో ఉన్నారని అన్నారు. ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని చెప్పారు. పాలకులను అదుపులో ఉంచాల్సిన అవసరం ఉందని కూడా ఉన్నారు. తాము పెట్టిన రెండు డిమాండ్స్ ఇంకా మిగిలే ఉన్నాయని దీప్కే అన్నారు. అవి సాధించేవరకూ ముందుకు సాగుతూనే ఉంటామని అన్నారు.

## ప్రజాశక్తి ఎప్పుడూ గొప్పదే

.. మొదటిపేజీ తరువాయి



మంది యువతీ యువకులు దండుకట్టి తరలివచ్చారని తెలిసిందే. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరై భావోద్వేగంతో ప్రసంగించారు. 'పరీక్ష పే చర్చ పెట్టిన మీరు పేపర్ లీకేజీలపై ఎందుకు పెట్టలేదు? ఏటా 2 కోట్ల ఉద్యోగాల హామీ ఏమైంది?' అని కేంద్రాన్ని నిలదీశారు. ఢిల్లీలో పిల్లలపై దాడులను చూస్తుంటే ఇద్దరు పిల్లల తండ్రినైన తన మనస్సు చలించిపోతున్నదని ఆవేదన వ్యక్తంచేశారు. మోదీ, రేవంత్ ప్రభుత్వాలపై తనదైన శైలిలో పంచులు విసిరారు. ఢిల్లీలో యువతపై మోదీ సర్కార్ సాగిస్తున్న దమనకాండను కండ్లకుకట్టారు. రేవంత్ దాగుడు మూతలను ఎత్తిచూపారు. ఢిల్లీ వీధుల్లో న్యాయం కోసం పోరాడుతున్న యువకులపై ఉగ్రవాదులు, దేశద్రోహులు, పాకిస్థాన్ నుంచి నిధులు వస్తున్నాయని అడ్డగోలుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. నిజంగానే కేంద్రానికి బాధ్యత ఉంటే ఉద్యమిస్తున్న విద్యార్థుల వద్దకెళ్లి చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాల్సి ఉండేదన్నారు.

## అబద్ధాలతో ఆగమవుతున్న కడియం

.. మొదటిపేజీ తరువాయి



స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గత వారం రోజులుగా నియోజకవర్గంలో తిరుగుతూ కడియం శ్రీహరి అబద్దాలు మాట్లాడుతూ ఆగమాగం అవుతున్నారని ఎద్దేవా చేశారు. ఆయన మాటలన్నీ చిన్నపిల్లల చిలిపి చేష్టలు, కారుకూతల్లాగే ఉన్నాయని మండిపడ్డారు. తెలంగాణను ఎండబెడుతూ ఆంధ్రప్రదేశ్‌కి నీటిని దోచిపెట్టేలా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కాళేశ్వరం అంటే కేవలం మేడిగడ్డ మాత్రమే కాదని, 16 రిజర్వాయర్లకు నీరందించే కల్పతరువు అని స్పష్టం చేశారు. కేసీఆర్‌కు చెడ్డపేరు తేవడానికే కాళేశ్వరంపై రేవంత్ రెడ్డి కుట్రలు చేస్తున్నారని, ఇప్పుడు కేంద్రానికి లేఖలు రాయడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డికి ప్రాజెక్టులపైనా, రైతుల సమస్యలపైనా కనీస అవగాహన లేదని రాజయ్య దుయ్యబట్టారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలన వల్ల కరువు వస్తే, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో కడియం శ్రీహరి వల్ల కరువు వచ్చిందని వ్యాఖ్యానించారు. నకిలీ కాంగ్రెస్‌లోకి వెళ్లిన కడియం శ్రీహరి, ఎమ్మెల్యేగా ఉండి కూడా పంటలకు నీళ్లు ఇవ్వలేకపోతున్నానని చెప్పడం సిగ్గుచేటని అన్నారు. కడియం కేవలం కమిషన్లు వచ్చే పనులపైనే దృష్టి పెడతారని, కమిషన్లకు కక్కుర్తి పడి ప్రాజెక్టుల అంచనాలు పెంచిన చరిత్ర ఆయనదని తీవ్ర ఆరోపణలు చేశారు. నియోజకవర్గానికి ఎవరు ఎంత చేశారనే దానిపై బహిరంగ చర్చకు రావలసిందిగా కడియం శ్రీహరికి రాజయ్య సవాల్ విసిరారు. నేను చేసిన అభివృద్ధి పనులపై, నువ్వు చేసిన పనులపై చర్చకు సిద్ధం.. స్టేషన్ ఘనపూర్ అంబేద్కర్ విగ్రహం వద్దకు రావాలని సవాల్ చేశారు. అలాగే అసలు సిసలైన కాంగ్రెస్ నాయకులకు పదవులు రాకుండా కడియం అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. ఎక్కువ మాట్లాడకుండా కుక్కిన పేనులాగా ఉండు బిడ్డా అంటూ కడియం శ్రీహరికి హెచ్చరికలు జారీ చేశారు.

## నీట్ ఆందోళనతో దిగివచ్చిన ప్రధాన్


.. మొదటిపేజీ తరువాయి



నెరవేర్చడంతో తన నైతిక బాధ్యతగా భావించినట్లు లేఖలో పేర్కొన్నారు. 2026 మే 3న నిర్వహించిన నీట్ పరీక్షలో అవకతవకలు వెలుగులోకి రావడంతో కేంద్ర ప్రభుత్వం వెంటనే సీబీఐ విచారణకు ఆదేశించిందని గుర్తు చేశారు. పరీక్షను రద్దు చేసి, మళ్లీ నిర్వహించడంతో పాటు వచ్చే ఏడాది నుంచి కంప్యూటర్ ఆధారిత పరీక్ష విధానంలో నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. 20 లక్షల మందికి పైగా విద్యార్థుల కోసం తిరిగి పరీక్ష విజయవంతంగా నిర్వహించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో జూన్ 21నపరీక్ష విజయవంతంగా పూర్తయిందని అన్నారు. తాను మొదటి రోజు నుంచే బాధ్యత తీసుకున్నాని, ఎగ్జామ్ మాఫియా వల్ల ప్రతిభావంతులైన విద్యార్థులు నష్టపోకుండా కృషి చేశానని పేర్కొన్నారు. జూలై 16న ప్రకటించిన ఫలితాల్లో పేద, వెనకబడిన వర్గాలకు చెందిన అనేక మంది విద్యార్థులు విజయాన్ని సాధించడం సంతోషకరమని అన్నారు. ఇదే సమయంలో బాధ్యతయుతమైన పదవుల్లో ఉన్న వ్యక్తులు విద్యార్థుల్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం తనను బాధించిందని చెప్పారు. గత 10 రోజులుగా జరిగిన పరిణామాలు కలిచివేశాయని, ఇది నా వ్యక్తిగత ప్రతిష్టకు సంబంధించిన విషయం కాదని స్పష్టం చేసింది. జంతర్ మంతర్‌తో పాటు దేశవ్యాప్తంగా నెలకొన్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని, దేశవ్యతిరేక శక్తులు దీనిని ఉపయోగించుకోకుండా ఉండేందుకు, జాతీయ ఐక్యత కాపాడేందుకు, విద్యార్థుల భవిష్యత్తు చిక్కుల్లో పడకుండా ఉండేందుకు, వారు చదువులపై దృష్టి సారించేలా చేయడానే ఉద్దేశంతోనే ప్రధాన మంత్రికి రాజీనామా లేఖ సమర్పించినట్లు వెల్లడించారు. తనపై నమ్మకం ఉంచిన ప్రధానికి, కేంద్ర మంత్రివర్గ సహచరులకు, విద్యాశాఖ అధికారులకు థాంక్స్ చెప్పారు. దేశ సేవే తన జీవిత లక్ష్యమని, భవిష్యత్తులోనూ దేశ యువత కోసం సేవ చేస్తూనే ఉంటానని పేర్కొన్నారు.

## విద్యార్థులే నిజమైన దేశభక్తులు

.. మొదటిపేజీ తరువాయి



రాజీనామా చేయడంపై కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ హర్షం వ్యక్తం చేశారు. ఇది దేశ యువత సాధించిన విజయమని ఆమె పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల ఆకాంక్షలే అంతిమమని, యువత తమ గళాన్ని వినిపించి కేంద్ర ప్రభుత్వానికి గుణపాఠం చెప్పిందన్నారు. విద్యా వ్యవస్థలో నెలకొన్న సమస్యలపై విద్యార్థులు చేసిన పోరాటం ఫలించిందని ప్రియాంక గాంధీ వ్యాఖ్యానించారు. ఇది కోట్లాది మంది విద్యార్థుల విజయమని తెలిపారు. విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాలనే లక్ష్యంతో విద్యార్థులు పెద్ద ఎత్తున ఉద్యమించారని, వారి పోరాటం దేశవ్యాప్తంగా చర్చకు దారి తీసిందన్నారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం మరింత బాధ్యతగా వ్యవహరించాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు. విద్యా వ్యవస్థలో పారదర్శకత, నాణ్యత పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

## చట్టసభల వయోపరిమితి 21 ఏళ్లకు తగ్గించాలి

.. మొదటిపేజీ తరువాయి

నమోదైన కేసులను వెంటనే తొలగించాలని, వారి విజయాన్ని కాంగ్రెస్ ఖాతాలో వేసుకోబోమని స్పష్టం చేశారు. విద్యార్థులపై పెట్టిన కేసులను వెంటనే తొలగించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పార్లమెంట్‌లో కాంగ్రెస్ ఎంపీలంతా ఇదే నినాదాన్ని వినిపించాలని సూచించారు. విద్యార్థుల పోరాటం వల్లే కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేశారని, ఇది యువత సాధించిన విజయమని అన్నారు. విద్యార్థుల మొహాల్లో కనిపిస్తున్న ఆనందమే అసలైన విజయమని సీఎం రేవంత్ పేర్కొన్నారు. చప్పన్ ఇంచ్ ఛాతీ అంటూ గొప్పలు చెప్పుకునే నాయకత్వం.. దేశ యువత ముందు ఓడిపోయిందని విమర్శించారు. అయితే విద్యార్థులపై నమోదైన కేసులు ఇంకా తొలగించలేదని, వెంటనే వాటిని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. నీట్ కారణంగా ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పరామర్శించలేదని ఆరోపించారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించే వరకూ వారి తరఫున కాంగ్రెస్ పోరాటం కొనసాగిస్తుందని సీఎం స్పష్టం చేశారు. విద్యార్థుల పోరాటానికి కేంద్ర ప్రభుత్వం దిగివచ్చిందని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. కేంద్రం మెడలు వంచినందుకే ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారని పేర్కొన్నారు. మోదీ చరిష్మా తగ్గిందని, ఆయన చర్యలను ప్రపంచం ఖండించిందని వ్యాఖ్యానించారు. జెన్ జీ యువతకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించాలని మహేష్ గౌడ్ అన్నారు. 21 ఏళ్లకే చట్టసభల్లోకి వచ్చే అవకాశం కల్పించేలా చట్టం తీసుకురావాలని, ఈ మార్పును తెలంగాణ నుంచే ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సహా పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, జెన్ జీలు పాల్గొన్నారు.



## రాయలసీమను రత్నాలసీమగా మారుస్తా

.. మొదటిపేజీ తరువాయి

కూరగాయలు సాగు చేయాలని సూచించారు. అలూరు నియోజకవర్గంలో తాగునీటి ఎద్దడిపై సీఎం ఆరా తీశారు. నీటి సరఫరాలో ఆలూరు 18 శాతం వెనుకబడి ఉందని సభలో ప్రజలు చెప్పగా, సమస్య పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని హామీ ఇచ్చారు. అలాగే.. ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలని, జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని కోరారు. దంపతులు కూడా ఒకే ఇంట్లో ఉంటూ ఫోన్లకే పరిమితం కావడం సరికాదన్నారు. ఒక దౌర్భాగ్య పార్టీ ఉందంటూ సీఎం మండిపడ్డారు. బాబాయిని గొడ్డలితో చంపి,ఆ నిందను తనపై వేసేందుకు ప్రయత్నించారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాబోయే రోజుల్లో ఎవరు గొడ్డలి ఎత్తినా ఆ చేయి లేకుండా పోతుందని హెచ్చరించారు. తాము అందించే 'సూపర్ సిక్స్' పథకాలతో అభివృద్ధి, సంక్షేమం సమతులంగా ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు.

## ప్రహ్లాద్ జోషికి విద్యాశాఖ అప్పగింత

### ధర్మేంద్రప్రధాన్ రాజీనామా ఆమోదం

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :** ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా అనంతరం విద్యాశాఖ బాధ్యతలను కేంద్ర ప్రభుత్వం మరో మంత్రి ప్రహ్లాద్ జోషికి అప్పగించింది. ప్రస్తుతం కన్స్యూమర్ ఎఫైర్స్ శాఖ మంత్రిగా ఉన్న ఆయనకు అదనపు బాధ్యతలు అప్పగించింది. ప్రధాని సలహా మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రహ్లాద్ జోషికి విద్యాశాఖను కేటాయిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఇక ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను కూడా రాష్ట్రపతి ఆమోదించారు. కర్ణాటకలోని ధార్వాడ్ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రహ్లాద్ జోషి.. ఆహార, ప్రజాసరఫరా వ్యవహారాలు, పునరుత్పాదక ఇంధన శాఖ వ్యవహారాలను కూడా పర్యవేక్షిస్తున్నారు. భారత్ చొరవతో ఏర్పాటు చేసిన ఇంటర్నేషనల్ సోలార్ అలయన్స్‌కు ప్రెసిడెంట్‌గా ఉన్నారు.

# ఆగస్టు 10న జైల్ భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం**

**చండూరు, నీలగిరి వార్తా ప్రతినిధి, జులై 25:**



కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, వ్యవసాయ కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను ఆగస్టు 10న దేశవ్యాప్తంగా జరిగే జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం పిలుపునిచ్చారు. శనివారం చండూరు మండలం కేంద్రంలో " ఆగస్టు 10 న జరిగే జైల్ భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రం ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడ్ లు కార్మికుల హక్కులను హరించే విధంగా ఉన్నాయని, విద్యుత్ సవరణ బిల్లుతో రైతులపై అదనపు భారం పడుతుందని, వ్యవసాయ రంగం మరింత సంక్షోభంలోకి వెళ్లే ప్రమాదం ఉందన్నారు. గ్రామీణ పేదలకు ఉపాధి కల్పిస్తున్న ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాలను కేంద్ర ప్రభుత్వం మానుకోవాలన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించకుండా, వ్యవసాయానికి అవసరమైన ఎరువులు, విత్తనాలు, డీజిల్ ధరలు పెంచడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. కార్మికులు, వ్యవసాయ కార్మికులు, రైతులు ఐక్యంగా పోరాడితేనే ప్రజా వ్యతిరేక విధానాలను అడ్డుకోవచ్చని ఆయన స్పష్టం చేశారు. అంగన్వాడి, ఆశ, మధ్యాహ్న భోజన పథకం, ఐకెపి వివో ఏ, ఫీల్డ్ అసిస్టెంట్ ఆరోగ్యశాఖల లో వివిధ స్కీం లో కోటి మంది వర్కర్లు పనిచేస్తున్నారని, వీరికి ఉద్యోగ భద్రత, కనీస వేతనానికి నోచుకునే స్థితి లేదన్నారు. లేబర్ కోడ్స్ అమలయితే తరతరాలుగా పోరాడి సాధించుకున్న హక్కులు కార్మిక వర్గం కోల్పోతామని, నాలుగు లేబర్ కోడ్ లు ఉపసంహరించుకునే వరకు పోరాటం కొనసాగించాలన్నారు. అమెరికా, బ్రిటన్, న్యూజిలాండ్ లతో కేంద్ర ప్రభుత్వం స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను చేసుకున్నదని,

భారత వ్యవసాయ రంగంలోకి 32 దేశాల నుండి దిగుమతులను ప్రోత్సహించిందని, జీరో సుంకంతో దిగుమతులు రావడంతో దేశీయ వ్యవసాయ ఉత్పత్తుల ధరలు తగ్గిపోయి రైతులు దివాలా తీస్తున్నారని ఆయన అన్నారు. ఆగస్టు 10న నిర్వహించనున్న జైల్ భరో కార్యక్రమానికి పెద్ద ఎత్తున కార్మికులు, వ్యవసాయ కార్మికులు, రైతులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా
కమిటీ సభ్యులు జెర్రిపోతుల ధనంజయ, సిఐటియు సీనియర్ నాయకులు చిట్టి మల్ల లింగయ్య, రైతు సంఘం మండల కార్యదర్శిఈరటి వెంకటయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల కన్వీనర్ బల్లెం స్వామి, హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు సాయం కృష్ణయ్య, నాగరాజు, వెంకన్న, నగేష్, సైదులు, అంజి, జగన్, లింగస్వామి, బిక్షం, విజయ్, నరసింహ, బన్నీ, రమేష్, కుమార్, శివ, రాములు తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండలో పోలీసులు ఆకస్మిక తనిఖీలు



**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలో పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. నల్లగొండ నుంచి తెప్పించిన ప్రత్యేక కుక్క ద్వారా లాడ్జింగ్ లో పాన్ షాప్ షాపులలో శనివారం ఆకస్మికంగా కుక్క ద్వారా తనిఖీలు నిర్వహించామని దేవరకొండ సిఐ వెంకట్ రెడ్డి తెలిపారు. నల్గొండ నుంచి తెప్పించిన ప్రత్యేక కుక్క గంజాయి డ్రగ్స్ దాచి అమ్మిన వెంటనే గుర్తిస్తుందని వివిధ పాన్ షాపులు లాడ్జింగ్ లలో తనిఖీలు నిర్వహించామని తెలిపారు. గంజాయి డ్రగ్స్ విక్రయించిన దాచిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజు, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మండలవ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో తొలి ఏకాదశి వేడుకలు

### ఆలయాల్లో ప్రత్యేక పూజలు.. వేదమంత్రాల నడుమ అభిషేకాలు

### వర్షాలు సమృద్ధిగా కురవాలని గ్రామదేవతలకు జలాభిషేకాలు

**గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి, జూలై 25:**



?తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని గట్టుప్పల్ మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల్లోని ఆలయాలు శనివారం భక్తజన సందోహంతో కళకళలాడాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకుని కుటుంబ సభ్యుల ఆయురారోగ్యాలు, సుఖశాంతులు, పాడిపంటల సుభిక్షం కోసం మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయాల్లో వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య అభిషేకాలు, అర్చనలు, హోమాలు నిర్వహించడంతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. గట్టుప్పల్ శివాలయంలో శివలింగానికి పంచామృతాభిషేకం, రుద్రాభిషేకం, ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. అనంతరం సత్యనారాయణస్వామి వ్రతాన్ని వేదపండితుల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందారు. తేరటుపల్లి గ్రామంలోని పెద్దమ్మగుట్టపై కొలువుదీరిన శ్రీ లక్ష్మి చెన్నకేశవస్వామి ఆలయంలో తెల్లవారుజాము నుంచే విశేష పూజలు ప్రారంభమయ్యాయి. స్వామివారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించి ప్రత్యేక అలంకరణ చేశారు. సమీప గ్రామాల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి దర్శించుకున్నారు. అదే గ్రామంలోని భక్త మార్కండేశ్వరస్వామి ఆలయంలో శివునికి పంచామృతాభిషేకాలు, అష్టోత్తర శతనామార్చనలు

నిర్వహించారు. ఏకాదశి సందర్భంగా వర్షాలు సమృద్ధిగా కురిసి రైతాంగం సుభిక్షంగా ఉండాలని మహిళలు గ్రామదేవత నాబిశిల బొడ్రాయికి జలాభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలో మంచి వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని వేడుకున్నారు. శేరిగూడెంలోని సీతారామచంద్రస్వామి ఆలయంతో పాటు పెద్దమ్మతల్లి, ముత్యాలమ్మతల్లి ఆలయాల్లోనూ ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. భక్తులు కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకోగా, మహిళలు భక్తిగీతాలు ఆలపిస్తూ పూజల్లో పాల్గొన్నారు. పూజల అనంతరం ఆలయాల్లో తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. మండలవ్యాప్తంగా తొలి ఏకాదశి సందర్భంగా ఆలయాలన్నీవిద్యుద్దీపాలంకరణలతో శోభాయమానంగా కనిపించాయి. పూజా కార్యక్రమాల్లో ఆలయ అర్చకులు, ధర్మకర్తలు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తుల రాకపోకలతో ఆలయ ప్రాంగణాలు రోజంతా సందడిగా మారాయి.

## గరుడాద్రి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో తొలి ఏకాదశి పూజలు

**దేవరకొండ నీలగిరి వార్త**



దేవరకొండ పట్టణంలోని శ్రీ గరుడాద్రి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉదయం తెల్లవారుజామున 5 గంటలకు నుండి భక్తులు కిటకిటలాడారు. సాయంత్రం వేళ సైతం వేలాదిగా వచ్చిన భక్తులు శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదలను ఆలయ కమిటీ అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు ఆలంపల్లి నరసింహ, ప్రధాన కార్యదర్శి దొడ్డి అశోక్, అనబోలు శ్రీనివాస్ రెడ్డి,ఇమ్మడి భద్రయ్య, కర్నాటి పురుషోత్తం, పందిరి శేఖర్, తదితరులు ఉన్నారు.

## దేవరకొండ చేనేత సహకార సంఘం ప్రమాణ స్వీకారోత్సవం

**దేవరకొండ నీలగిరి వార్త**





చేనేత సహకార సంఘాల బలోపేతానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని గడిచిన 10 సంవత్సరాలలో చేనేత సహకార సంఘాలను గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని తెలంగాణలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేనేత వృత్తిని అభివృద్ధి పథంలో తీసుకెళ్లడం కోసం ఎన్నికలు నిర్వహించి మరో మారు పద్మశాలీలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. శుక్రవారం దేవరకొండ పట్టణంలోని చేనేత సహకార సంఘం నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం ఉత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ మాట్లాడుతూ పద్మశాలీలు ఐక్యతకు మారుపేరని అందుకే దేవరకొండ పట్టణంలో చేనేత సహకార సంఘం ఎన్నికలు ఏకగ్రీవం చేశారని తెలిపారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ పద్మశాలీల అభివృద్ధి కోసం తన వంతుగా ఎన్నడు వెనకడుగు వేసేది లేదని తెలిపారు . ఈ కార్యక్రమానికి మరో ముఖ్యఅతిథిగా శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ కమిటీ సభ్యులు చిలువేరు కాశీనాథ్ మాట్లాడుతూ గతమెంతో వైభవంతో కూడుకున్నటువంటి వృత్తి నేడు కనుమరుగవుతున్నప్పటికీ చేనేత సహకార సంఘం ఎన్నికలు నిర్వహించి నూతన పాలకవర్గానికి వృత్తి బలోపేతానికి కృషి చేయడానికి అవకాశం దొరికిందని తెలిపారు . ఈ కార్యక్రమానికి నలగొండ డిసిసి అధ్యక్షుడు పున్న కైలాస నేత హాజరై నూతన చైర్మన్ పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు .

ఈకార్యక్రమంలో దేవరకొండ మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, దేవరకొండ చేనేత సహకార సంఘం అధ్యక్షులు చేరిపల్లి బాలరాజు , ఉపాధ్యక్షులు చిలువేరు స్వామి నందీశ్వర్, ప్రధాన కార్యదర్శి పున్న గోవర్ధన్, కోశాధికారి వనం శ్రీను, సభ్యులు గుర్రం విజయలక్ష్మి, రాపోలు భారతమ్మ, పులిపాటి నరసింహ, పగిడిమర్రి శ్రీనివాసులు , చిటిపోలు శ్రీధర్ లతోపాటు మేనేజర్ పులిజాల శ్రీనివాసులు, పగిడిమర్రి రఘురాములు, సిరిపోతు శ్రీరాములు, ఏలే యాదయ్య చిలువేరు చంద్రమౌళి, వనం చంద్రమౌళి, పద్మశాలి సంఘం అధ్యక్షుడు ఉప్పల శ్రీను కార్యదర్శి పగిడిమర్రి నాగరాజు కోశాధికారి గాజుల వినయ్ కౌన్సిలర్లు పులిజాల జానీ భవాని, గాజుల మురళి సావిత్రి, పద్మశాలి మహిళా సంఘం అధ్యక్షురాలు చేరుపల్లి జయలక్ష్మి, కార్యదర్శి సంఘీశెట్టి జోత్స్న కోశాధికారి గాజుల యాదమ్మ, నూతన అధ్యక్షుడు పాలకవర్గాన్ని పలువురు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కుల ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో మృతి చెందిన కుటుంబానికి చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**దేవరకొండ నీలగిరి వార్త**

గొట్టిముక్కల గ్రామానికి చెందిన ఇంద్రోజు విక్రమ్ చారి సంవత్సరం క్రితం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మరణించడం జరిగింది. స్థానిక శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ సహకారంతో వచ్చిన చెక్ ని విక్రమ్ చారి తల్లికి కి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల గ్రామ సర్పంచ్ ఎరుకల పార్వతి వెంకటేష్ గౌడ్ ,యూత్ కాంగ్రెస్ దేవరకొండ మండల అధ్యక్షులు ముకురోజు రాజు డిఈ బాల్య నాయక్ ,ఏఈ రాజేష్ , తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ ఖిల్లాదుర్గం కోనేరులో చేరిన గుర్రపు డెక్క



**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ ఖిల్లా దుర్గం సందర్శించిన పర్యటకులకు దేవాలయాలు తోపాటు ఆనాటి రాచరిక పరిపాలనకు దర్పణంగా నిలిచిన రాజకోటలు మందిరాలు అశ్వశాలలు ధాన్యాగారాలు చారిత్రక పరిపాలనకు దర్పణంగా నిలిచిన దేవరకొండ ఖిల్లా దుర్గం ఆనవాళ్లను కోల్పోతున్నప్పటికీ అనేక వందల సంవత్సరాలుగా నీటితో జలకలను తరిపించే కోనేరు నేడు ఎల్లి ఎలినో ప్రభావం వల్ల కోనేరులో గుర్రపు డెక్క చేరి కోనేరు స్వరూపాన్ని కోల్పోయింది. నీటి తో ఉండే కోనేరు పూర్తిగా గుర్రపు డెక్క చేరడంతో పర్యటకులు సైతం కోనేరు భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారనుందని అదే జరిగితే కోనేరు పూర్వ వైభవాన్ని కోల్పోయే పరిస్థితి ఉందని పర్యటకుల అభిప్రాయం.

## జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలకు సంఘీభావ కొవ్వొత్తుల ప్రదర్శన

**దేవరకొండ నీలగిరి వార్త**




నల్గొండ జిల్లా పార్టీ ఆధ్వర్యంలో నీట్ పేపర్ లీక్ పైన విద్యార్థులు చేస్తున్న పోరాటానికి మద్దతుగా ఉద్యమకారులకు సంఘీభావం తెలియజేస్తూ కొవ్వొత్తుల ప్రదర్శనను నల్గొండ జిల్లా డిసిసి అధ్యక్షుడు పున్న కైలాస్ నేత నేతృత్వంలో శనివారం నల్గొండ కేంద్రంలోని క్లాక్ టవర్ వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లగొండ డిసిసి అధ్యక్షుడు పున్న కైలాస్ నేత మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో విద్యార్థులు తమ హక్కుల కోసం నెల రోజులపాటు చేసిన నిరసన ఉద్యమాలు చరిత్రలో నిలిచిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పున్న వెంకటేశ్వర్లు, నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి హనుమంతు వెంకటేష్ గౌడ్, దేవరకొండ చేనేత సహకార సంఘం చైర్మన్ చేరుపల్లి బాలరాజు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పొన్నబోయిన సైదులు,మోర అశోక్ గుర్రం నిరంజన్, తదితరులు పాల్గొన్నారు.

## బూరుగడ్డ దేవాలయంను దర్శించుకున్న ఐఏఎస్ ట్రైనీ అధికారులు



**నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్**

. శ్రీ ఆది వరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామి వారిని శ్రీ అనంతపద్మనాభ స్వామి వారిని శ్రీ గోదా అమ్మ వారిని దర్శించుకుని ఘనంగా పూజలు నిర్వహించిన ట్రైనీ ఐఏఎస్ అధికారులు శ్రీ రవితేజ, శ్రీమతి అనూష ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు ఆలయ చైర్మన్ యరగాని బిక్షం గౌడ్, ధర్మకర్తలు:- యరగాని సతీష్. ప్రార్థన బోయిన గంగయ్య. గూడెపు నాగలింగం. అద్దంకి సంధ్య. పిట్టల గురవయ్య. కస్తల శంకర్. అర్చకులు హరీష్ కుమారా చార్యులు మరియు హుజూర్ నగర్ తహసిల్దార్ కవితా రెడ్డి. ఎంపీడీవో దేవిరెడ్డి సుమంత్ రెడ్డి. గ్రామ సర్పంచ్ యరగాని రాధా నాగరాజు. మార్కెట్కమిటీ చైర్మన్ దేశ్ముఖ్ రాధిక అరుణ్ కుమార్.
ఆలయ సిబ్బంది కిరణ్ గౌడ్. వై రమేష్. వై ఉపేందర్. తదితరులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు,

## శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయానికి వాటర్ ఆర్వో ప్లాంట్ బహూకరణ

**దేవరకొండ నీలగిరి వార్త**



దేవరకొండ పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలోని దుర్గామాత ఆలయంలో పట్టణానికి చెందిన తొడుపునూరు సంతోష్ స్వాతి, చందా దయాకర్ సువర్ణ, దాతల సహకారంతో శుక్రవారం తడుపునూరి దయానంద్ పద్మశ్రీలు దేవాలయ అధ్యక్షుడు వనం జగదీశ్వర్ కు ఆర్వో ప్లాంట్ ను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాదులోని రాణిగంజ్ లో భగీరథ వాటర్ సొల్యూషన్స్ కంపెనీ నిర్వహిస్తున్నామని దాని ద్వారా దేవాలయంలో భక్తులకు దాహార్తిని తీర్చడం కోసం తన స్నేహితురాలైన పున్నశైలజ గుర్రం విజయలక్ష్మిలు కోరడంతో తన కుమారుడు మరిది ద్వారా ఆరో ప్లాంటును దేవాలయానికి అందించామని తెలిపారు.
దేవాలయానికి వచ్చేటువంటి భక్తులకు స్వచ్ఛమైన మంచినీటి అందించేందుకు ముందుకు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, దేవరకొండ చేనేత సహకార సంఘం సభ్యురాలు గుర్రం విజయలక్ష్మి , ఆలయ అధ్యక్షులు వనం జగదీశ్వర్, ప్రధాన ఆలయ అర్చకుడు గజ్జలకొండ మహేశ్వరాచార్యులు, టెక్నీషియన్ సఫావట్ చందు, తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్,మక్త డివిజన్ ల పరిధిలోని పలు కాలనీల సర్ కార్యక్రమంలో పాల్గొన్న యలమంచి ఉదయ్ కిరణ్ ..



**మియాపూర్ నీలగిరి వార్త :**

భారత ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమంలో భాగంగా, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, చైర్మన్, మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్ మియాపూర్--మక్త డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో పర్యటించి సర్ కార్యక్రమం అమలు తీరును ప్రత్యక్షంగా పర్యవేక్షించారు.మియాపూర్--మక్త డివిజన్ పరిధిలోని ప్రగతి ఎన్క్లేవ్,ఆర్బిఆర్, జనప్రియ వెస్ట్ సిటీ, ప్రజయ షెల్టర్స్, బీకే ఎంక్లేవ్, మక్త, జేపీ నగర్ కాలనీ తదితర ప్రాంతాల్లో పర్యటించిన యలమంచి ఉదయ్ కిరణ్ బీఎల్ఓలు, బీఎల్ఏలు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులతో కలిసి సర్ కార్యక్రమం పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజల నుంచి వివరాలను తెలుసుకుని, ఓటరు నమోదు మరియు ధృవీకరణ ప్రక్రియ సజావుగా కొనసాగుతున్న తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా యలమంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ ప్రతి అర్హత కలిగిన పౌరుడు తమ ఓటరు నమోదు వివరాలను తప్పనిసరిగా పరిశీలించుకోవాలని, ఓటరు జాబితాలో తమ పేరు సక్రమంగా నమోదై ఉందో లేదో నిర్ధారించుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో ప్రతి ఓటరు బాధ్యతాయుతంగా భాగస్వామి కావాలని, ఓటరు జాబితా సవరణ ప్రక్రియను నిర్లక్ష్యం చేయకుండా నిర్ణీత గడువులో పూర్తి చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి అర్హత కలిగిన ఓటరు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ నమోదు ప్రక్రియను పూర్తి చేసుకునేలా అవసరమైన మార్గనిర్దేశం, సహకారం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొని తమ వివరాలను సరిచూసుకోవడం ద్వారా ప్రజాస్వామ్య హక్కును మరింత పటిష్టంగా కాపాడుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో రావిపాటి వెంకటేశ్వరరావు , శంకర్ చారి, మహేశ్వర్, గోవర్ధన్, ఐన రెడ్డి,శ్రీకాంత్, సదానందం, గోపాల కృష్ణ, విజయలక్ష్మి, వెంకటేశ్వరరావు, రామకృష్ణ, శరత్, మధు, రాధాకృష్ణ, సతీష్, ప్రవీణ్, వంశీ, రత్నాచారి, రామ్, శశి తదితరులతో పాటు పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు, యువకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా బీజేపీ కౌన్సిల్ మెంబర్ గా గుండె గణేష్ ముదిరాజ్ నియామకం..

**మియాపూర్ నీలగిరి వార్త**



: రంగారెడ్డి జిల్లా బీజేపీ కౌన్సిల్ మెంబర్ గా శేరిలింగంపల్లి నియోజకవర్గం, మియాపూర్ డివిజన్ కు చెందిన సీనియర్ నాయకుడు గుండె గణేష్ ముదిరాజ్ ను అధిస్థానవర్గం నియమిశీచారు. సందర్భంగా గణేష్ ముదిరాజ్ మాట్లాడుతూ పార్టీ పట్ల అంకితభావం, ప్రజాసేవాలో ఉంటూ పార్టీ ఇచ్చిన ఆదేశాలను తూచ తప్పకుండా పాటించడం వల్ల తన సేవలను గుర్తించిన పార్టీ అధిష్టాన వర్గం తనను జిల్లా కమిటీలో తీసుకోవడం ఆనందంగా ఉందన్నారు. తనపై నమ్మకం ఉంచి నాకు ఈ పదవి రావడానికి కారకులైన శేరిలింగంపల్లి ఇంచార్జి రవికుమార్ యాదవ్, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి , రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు లకి, స్థానిక నాయకులకు, అనుబంధ సంఘాల వారికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, పార్టీ అభివృద్ధి కి మరింత శక్తి వంచన లేకుండా పనిచేస్థానన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, అందరిని కలుపుకొని, ప్రజలను చైతన్య పరుస్తామని పేర్కొన్నారు.

# విద్యార్థి,యువజనుల పోరాట ఫలితమే ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా ప్రజాస్వామ్యం గెలిచింది..

**టి. రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు**

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**




కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం దేశవ్యాప్తంగా విద్యార్థి, యువజన సంఘాలు, ప్రజాస్వామ్య శక్తులు సాగించిన నిరంతర పోరాటాల విజయమని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు టి. రామకృష్ణ పేర్కొన్నారు.నీట్ వ్యవహారంలో జరిగిన అవకతవకలు, విద్యా వ్యవస్థలో నెలకొన్న అక్రమాలు, కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిపై విద్యార్థులు, యువజనులు దేశవ్యాప్తంగా చేపట్టిన ఉద్యమాలు కేంద్ర ప్రభుత్వాన్ని వెనక్కి తగ్గేలా చేశాయని ఆయన అన్నారు. ప్రజల ఐక్య పోరాటం ముందు అధికార అహంకారం నిలవదని ఈ పరిణామం మరోసారి నిరూపించిందన్నారు.

విద్యను కార్పొరేట్ శక్తులకు అప్పగించే విధానాలను కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విరమించుకోవాలని, పారదర్శకమైన, సమాన అవకాశాలు కల్పించే విద్యా విధానాన్ని అమలు చేయాలని టి. రామకృష్ణ డిమాండ్ చేశారు. నీట్ వంటి పరీక్షల పేరుతో విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురిచేసే విధానాలను పునసమీక్షించి, ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని కోరారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేది ప్రజల చైతన్యపూర్వక పోరాటాలేనని, విద్యార్థులు, యువజనులు ఇదే స్ఫూర్తితో ప్రజా సమస్యలపై మరింత ఐక్యంగా ఉద్యమించాలని టి. రామకృష్ణ పిలుపునిచ్చారు.


# మియాపూర్,మక్త డివిజన్ ల పరిధిలోని పలు కాలనీల సర్ కార్యక్రమంలో పాల్గొన్న యలమంచి ఉదయ్ కిరణ్ ..

**మియాపూర్ నీలగిరి వార్త**

: భారత ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమంలో భాగంగా, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, చైర్మన్, మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్ మియాపూర్--మక్త డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో పర్యటించి సర్ కార్యక్రమం అమలు తీరును ప్రత్యక్షంగా పర్యవేక్షించారు.మియాపూర్--మక్త డివిజన్ పరిధిలోని ప్రగతి ఎన్క్లేవ్,ఆర్బిఆర్, జనప్రియ వెస్ట్ సిటీ, ప్రజయ షెల్టర్స్, బీకే ఎంక్లేవ్, మక్త, జేపీ నగర్ కాలనీ తదితర ప్రాంతాల్లో పర్యటించిన యలమంచి ఉదయ్ కిరణ్ బీఎల్ఓలు, బీఎల్ఏలు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులతో కలిసి సర్ కార్యక్రమం పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజల నుంచి వివరాలను తెలుసుకుని, ఓటరు నమోదు మరియు ధృవీకరణ ప్రక్రియ సజావుగా కొనసాగుతున్న తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా యలమంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ ప్రతి అర్హత కలిగిన పౌరుడు తమ ఓటరు నమోదు వివరాలను తప్పనిసరిగా పరిశీలించుకోవాలని, ఓటరు జాబితాలో తమ పేరు సక్రమంగా నమోదై ఉందో లేదో నిర్ధారించుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో ప్రతి ఓటరు బాధ్యతాయుతంగా భాగస్వామి కావాలని, ఓటరు జాబితా సవరణ ప్రక్రియను నిర్లక్ష్యం చేయకుండా నిర్ణీత గడువులో పూర్తి చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి అర్హత కలిగిన ఓటరు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ నమోదు ప్రక్రియను పూర్తి చేసుకునేలా అవసరమైన మార్గనిర్దేశం, సహకారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొని తమ వివరాలను సరిచూసుకోవడం ద్వారా ప్రజాస్వామ్య హక్కును మరింత పటిష్టంగా కాపాడుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో రావిపాటి వెంకటేశ్వరరావు , శంకర్ చారి, మహేశ్వర్, గోవర్ధన్, ఐన రెడ్డి,శ్రీకాంత్, సదానందం, గోపాల కృష్ణ, విజయలక్ష్మి, వెంకటేశ్వరరావు, రామకృష్ణ, శరత్, మధు, రాధాకృష్ణ, సతీష్, ప్రవీణ్, వంశీ, రత్నాచారి, రామ్, శశి తదితరులతో పాటు పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు, యువకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ చీఫ్ వీఫ్ మహేందర్ రెడ్డి మాతృమూర్తి రుక్కమ్మకు కన్నీటి వీడ్కోలు





**తాండూరు, జూలై 25**

**రుక్కమ్మ అంతిమ యాత్రలో మాజీ మంత్రి సబితా రెడ్డి**

**భారీ జనం మధ్య అంతిమ వీడుకోలు**

: ప్రభుత్వ చీఫ్ వీఫ్ పట్నం మహేందర్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిల మాతృమూర్తి రుక్కమ్మకు కన్నీటి వీడ్కోలు పలికారు. తల్లి అంతిమ యాత్రలో ముందుండి అన్ని కార్యక్రమాలను బాధ్యతగా నిర్వహిస్తూ, మాతృమూర్తికి చివరి వీడ్కోలు పలికారు. నాన్నమ్మ అంతిమయాత్రలో పట్నం అవినాష్ రెడ్డి, పట్నం రినీష్ రెడ్డిలు పాడె మోశారు. రుక్కమ్మ కడసారి యాత్రలో మాజీ హోం మంత్రి పి. సబిత ఇంద్రారెడ్డి, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ జిల్లా పరిషత్ చైర్పర్సన్ పట్నం సునీత మహేందర్ రెడ్డి తో పాటు ఎమ్మెల్యే లు ,ఎమ్మెల్సీ లు ,డీసీసీబీ చైర్మన్ లు మాజీ డీసీసీబీ చైర్మన్ లు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, తాండూర్ మండల్, పెద్దేముల్ మండల్, యాలాల్ మండల్, బషీరాబాద్ మండల్ నాయకులు,తాండూర్ పట్టణం నాయకులు యువ నాయకులు, అభిమానులు తదితరులు అంతిమ యాత్రలో పాల్గొన్నారు.





# ఇందిరా నగర్ రోడ్డు అధ్వానం

**ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు**

**తాండూరు, జూలై 25 :**

**రోడ్డు పై మురుగు నీరు**

**పాఠశాల నుంచి పారుతున్న మురుగు నీరు**

తాండూర్ పట్టణంలోని ఇందిరా నగర్ రోడ్డు అధ్వానంగా మారింది. ఎన్టీఆర్ కాలనీ నుంచి ఇందిరా నగర్ కు వెళ్లే రోడ్డు మార్గం గుంతల మయంగా మారింది. విజయనగర్ కాలనీలోని గురుకుల పాఠశాలకు సంబంధించిన మురుగునీరు అంతా రోడ్డుపై ప్రవహించడంతో దుర్గంధపు వాసన వెదజల్లుతుంది. అటు నుంచి వచ్చిపోయే ప్రయాణికులకు ప్రతినిత్యం ఇబ్బందులు తప్పడం లేదు. ఎ

ఎన్టీఆర్ కాలనీ మెయిన్ రోడ్డు నుంచి ఇందిరా నగర్ వరకు రోడ్డు నిర్మాణం చేపడితే కాలనీ ప్రజలతో పాటు అటు దస్తగిరి పేట ప్రజలకు కూడా సౌకర్యంగా ఉంటుందని స్థానికులు కోరుతున్నారు. నాయకులు, అధికారులు స్పందించి ఇందిరా నగర్ రోడ్డును బాగు చేయాలని ప్రజలు కోరుతున్నారు.





# ఆర్టీఈతో ఉచిత విద్య

**జాయింట్ కలెక్టర్‌కు 2బీహెచ్‌కే లబ్ధిదారుల కృతజ్ఞతలు**

**మల్కాజ్గిరి, నీలగిరి వార్త**

ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం (ఆర్టీఈ--2009) కింద పేద కుటుంబాల పిల్లలకు ప్రముఖ ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత ప్రవేశాలు కల్పించడంలో కీలక పాత్ర పోషించిన మల్కాజ్గిరి జాయింట్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఐఏఎస్‌ను తెలంగాణ డిగ్నిటీ హౌసింగ్ కాలనీస్ 2బీహెచ్‌కే జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) నాయకులు, డబుల్ బెడ్‌రూమ్ కాలనీల లబ్ధిదారులు తమ పిల్లలతో కలిసి కలెక్టరేట్‌లో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా శ్రీ చైతన్య, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ (డీపీఎస్), గౌతమ్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్, వియంఆర్ స్కూల్, జవహర్‌నగర్ పైనీర్ హైస్కూల్ వంటి ప్రముఖ విద్యాసంస్థల్లో తమ పిల్లలకు ఉచిత సీట్లు లభించడం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే అవకాశాన్ని కల్పించేందుకు జాయింట్ కలెక్టర్ చేసిన కృషిని వారు అభినందించారు.

అదేవిధంగా తమ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, విద్యార్థులకు న్యాయం జరిగేలా నిరంతరం కృషి చేసిన 2బీహెచ్‌కే జేఏసీ నాయకులకు, సభ్యులకు కూడా లబ్ధిదారులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ ప్రతినిధులు, లబ్ధిదారులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాక్రోచ్ ఉద్యమాన్ని హైజాక్ చేసే యత్నాలు ?

విద్యార్థుల ఉద్యమాన్ని హైజాక్ చేసేందుకు కాంగ్రెస్, ఆప్ పార్టీలు నానా తంటాలు పడుతున్నాయి. తమ కంట్రోల్‌లో తీసుకునేందుకు రాహుల్ నానా యాతన పడుతున్నారు. తానే ముందుండి ఇదంతా నడిపిస్తున్న ట్లుగా వ్యవహరించారు. ప్రధాని మోడీ నివాసం ముందు ఆకస్మిక ధర్నాకు దిగడం, రాష్ట్రాల్లో మద్దతుగా కాంగ్రెస్ ఆందోళనలకు దిగడం చూస్తుంటే కాంగ్రెస్ రాజకీయ లబ్ది పొందేందుకు ఎత్తులు వేస్తోందని అర్థం అవుతోంది. అభిజిత్ దీప్కే వెనకాల కాంగ్రెస్ ఉందా లేదా అన్నది తెలియదు. ఒకవేళ ఉంటే విద్యార్థులు వెంటనే కాంగ్రెస్‌ను పక్కన పెట్టాలి. ఎందుకంటే విద్యార్థుల ఉద్యమం పక్కదారి పట్టే అవకాశం ఉంది. విద్యార్థులు ఉద్యమించడం ద్వారా ఒక్క నీట్ సమస్య కాకుండా అనేక సమస్యలు, ముఖ్యంగా దేశం ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడే ఛాన్స్ ఉంటుంది. కాంగ్రెస్‌ను దగ్గరకు రానీయనంతవరకు అభిజిత్ దీప్కే ఉద్యమానికి ధోకా ఉండదు. ఎందుకంటే నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని సీజేపీ డిమాండ్ చేస్తోంది. యువత కూడా జంతర్ మంతర్ వద్ద జరిగే నిరసనకు రావడంలో నిజాయితీ ఉంది. సోమవారం పార్లమెంట్ మార్చ్ సందర్భంగా పోలీసులు, నిరసనకారులకు మధ్య హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ ఘర్షణల్లో రెండు వర్గాలు గాయపడ్డాయి. ఈ ఉద్యమంలో ప్రధాన ఎజెండా పేపర్ లీకుల నుంచి విషయం తప్పుదారి పడుతున్నట్లు కనిపిస్తోంది. ఉద్యమంలో యువత పాల్గొంటున్నప్పటికీ, వారితో పాటు కొన్ని మత శక్తులు కూడా ప్రవేశించాయని స్పష్టంగా తెలుస్తోంది. ముఖ్యంగా జంతర్ మంతర్ వద్ద అసలైన ఎజెండా పక్కకు పోయి రామమందిరం, హిందూ దేవతల్ని తిట్టడం, జర్నలిస్టులపై దాడులు, భారత సైన్యంపై విద్వేష వ్యాఖ్యలు, జిహాద్ నినాదాలు వినిపించడం ఆందోళన కలిగిస్తోంది. కొన్ని శక్తులు ఈ ఉద్యమాన్ని హైజాక్ చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఈ క్రమంలో విద్యార్థి ఉద్యమం మత ఉద్యమంగా మారుతుందా అనే అనుమానాలు కలుగుతున్నాయి. మరోవైపు, నిహాంగ్ సిక్కులు కత్తులు, కిర్పాన్లు, ఈటెలతో కనిపించడం మరింత వివాదాస్పదమైంది. వీటిని ఊపుతూ ప్రదర్శనలు చేయడంపై ప్రజల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతు న్నాయి. పలువురు మేధావులు కూడా ఈ పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సరైన సమన్వయం లేకపోతే ప్రశాంతమైన ఉద్యమం బయటి శక్తుల ప్రయోజనాలకు ఉపయోగించే ప్రమాదం ఉందని అభిప్రాయపడుతున్నారు. బుధవారం రాత్రి యూట్యూబర్లపై దాడి, నిరసనకారులు-నిహాంగ్ సిక్కులకు మధ్య ఘర్షణకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. పెద్ద సంఖ్యలో ప్రజలు చేరుతుండటం మహిళల భద్రతకు ప్రమాదంగా మారింది. ఒక యువతిపై లైంగిక వేధింపులకు ప్రయత్నిస్తున్న వీడియో బయటకు రావడం మరింత ఆందోళనకు గురిచేసింది. పేపర్ లీక్ అంశాలతో పాటు మతం, ప్రాంతీయ ఉద్యమాలు, రాజకీయ అంశాలు ప్రస్తావనకు వస్తుండటం చూస్తే ఉద్యమం అసలు లక్ష్యం బలహీనపడుతుందా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంపై గత కొద్ది రోజులుగా జంతర్‌మంతర్ దగ్గర విద్యార్థులు ఆందోళనలు కొనసాగిస్తున్నారు. చలో పార్లమెంట్ ముట్టడి సందర్భంగా విద్యార్థులపై పోలీసులు అమానుషంగా లాఠీఛార్జ్ నిర్వహించారు. దీంతో చాలా మంది బాలికలకు తీవ్ర గాయాలయ్యాయి. పలువురి పరిస్థితి విషమంగా కూడా మారింది. ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో విస్తృతంగా వైరల్ అయ్యాయి. దీంతో దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున విద్యార్థులకు మద్దతు లభించింది. సినీ, క్రికెటర్లు, విపక్ష రాజకీయ నాయకుల నుంచి సంపూర్ణ మద్దతు లభించింది. ఈ క్రమంలో తాజాగా జంతర్‌మంతర్ దగ్గర కిలోమీటర్ దూరంలో ఇంటర్నెట్, మొబైల్ సేవలు నిలిచిపోయాయి.

# శ్రీ గరుడాద్రి వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకొని 5,00, 116 రూపాయల విరాళం అందిస్తానని హామీ

బి ఆర్ ఎస్ పార్టీ నాయకుడు వడ్త్య రమేష్

**దేవరకొండ నీలగిరి వార్త**



దేవరకొండ పట్టణంలో కొలువై నూతనంగా నిర్మించిన శ్రీ గరుడాద్రి వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించిన బి ఆర్ ఎస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ అనంతరం కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. ఆలయ నిర్మాణానికి తమ వంతు సహాయంగా 5,00,116.ట ఐదు లక్షల నూట పదహారుఊరూపాయల విరాళం అందిస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అల్లంపల్లి నరసింహ , దొడ్డి అశోక్, ఇమ్మడి భద్రయ్య, అనబోలు శ్రీనివాస్ రెడ్డి పందిరి శేఖర్, తదితరులు పాల్గొనారు.

# మహిళలు స్వశక్తితో ఎదగాలి

జ్యోతి లేడీస్ టైలరింగ్ ను ప్రారంభించిన డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి

**దేవరకొండ నీలగిరి వార్త**



మహిళలు స్వశక్తితో ఎదిగి నలుగురికి ఆదర్శంగా నిలవాలని కొండమల్లేపల్లి పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి అన్నారు. కొండమల్లేపల్లి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన జ్యోతి లేడీస్ టైలరింగ్ ఫ్యాషన్ డిజైనింగ్ సంస్థను శనివారం డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా మహిళలకు సరికొత్త టెక్నాలజీ ఎంబ్రాయిడింగ్ దుస్తులను వినియోగదారులు ఆకర్షించే విధంగా వ్యాపారాన్ని కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి పలువురు రాజకీయ, సామాజిక నాయకులు హాజరై నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేసి, సంస్థ అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమానికి ఉట్కూరి వేమన్ రెడ్డి నల్గొండ డిసిసిప్రధాన కార్యదర్శి, ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభోత్సవాన్ని నిర్వహించారు.అలాగే కంభంపాటి వెంకటమ్మ మహిళా కాంగ్రెస్ పార్టీ కొండమల్లేపల్లి అధ్యక్షురాలు, యేకుల అంబేద్కర్ యూత్ కాంగ్రెస్ దేవరకొండ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి, చింతకుంట్ల మాజీ సర్పంచులు పంది రుద్రమ్మ, శవ్వ వెంకటయ్య, మాజీ సర్పంచ్ చిన్న ఆడిశర్లపల్లి గడ్డం శ్రీరాములు,

ఎమ్మార్పీఎస్ కొండమల్లేపల్లి మండల అధ్యక్షులు ఏదుల ఎల్లయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ మూడవత్ శంకర్, చింతకుంట్ల ఉప సర్పంచ్ దాసరి బాలకృష్ణ, వార్డ్ మెంబర్లు వినోద్, రమేష్, రాధిక, ఎమ్మార్పీఎస్ చింతకుంట్ల గ్రామ శాఖ అధ్యక్షులు వస్కుల శ్రీను, మాజీ అధ్యక్షులు పంది నాగేష్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఆదిరాల రమేష్, మాజీ వార్డ్ మెంబర్ గ్యార సరిత, కుటుంబ సభ్యులు తో పాటు శివ, అనిల్, మురళి, పల్లె లక్ష్మయ్య తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, మహిళలు టైలరింగ్ ఫ్యాషన్ డిజైనింగ్ రంగాల్లో నైపుణ్యాలను పెంపొందించుకుని స్వయం ఉపాధి సాధించాలని సూచించారు. నూతనంగా ప్రారంభమైన జ్యోతి లేడీస్ టైలరింగ్ ఫ్యాషన్ డిజైనింగ్ సంస్థ విజయవంతంగా కొనసాగి స్థానిక మహిళలకు ఉపాధి, శిక్షణ అవకాశాలను అందించాలని ఆకాంక్షించారు.

# విద్యార్థుల ఐక్య పోరాటానికి విజయం

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా

స్వాగతించదగ్గ పరిణామం బి.ఆర్.ఎస్.వి రాష్ట్ర ఉపాధ్యక్షులు వేములరాజు

**దేవరకొండ నీలగిరి వార్త**




విద్యార్థుల న్యాయమైన హక్కుల సాధన కోసం దేశవ్యాప్తంగా సాగిన ఐక్య ఉద్యమం ప్రజాస్వామ్య చరిత్రలో ఒక ముఖ్యమైన విజయంగా నిలిచిందని బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు పేర్కొన్నారు.విద్యార్థుల నిరంతర పోరాటం, ఐక్యత, ప్రజాస్వామ్య పద్ధతిలో సాగిన ఉద్యమం ఫలితంగానే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సి వచ్చిందని ఆయన అన్నారు.విద్యార్థుల స్వరం ఎంత శక్తివంతమైనదో ఈ పరిణామం మరోసారి దేశానికి చాటిచెప్పిందన్నారు. విద్యా వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం, విద్యార్థుల ప్రయోజనాల పరిరక్షణ కోసం పోరాడిన ప్రతి విద్యార్థికి ఆయన అభినందనలు తెలిపారు.భవిష్యత్తులో కూడా విద్యార్థుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంతో పరిష్కరించాలని, విద్యార్థుల భవిష్యత్తుతో రాజీ పడే విధానాలను పూర్తిగా విరమించుకోవాలని వేముల రాజు డిమాండ్ చేశారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో ఉచిత ప్రసాదం మంచినీటి సరఫరా



**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ ఖిల్లా దుర్గాన్ని సందర్శించే పర్యటకుల కోసం లయన్స్ క్లబ్ దేవరకొండ ఉచిత ప్రసాదం మంచినీరును అందించి వారికి బాసటగా నిలిచారు.తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా 500 సంవత్సరాల చరిత్ర కలిగిన యాదవ రాజులు పరిపాలించిన అతి పురాతనమైన ఖిల్లా దుర్గం లో ప్రతి సంవత్సరం తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా దేవరకొండ మరియు చుట్టుప్రక్కల ప్రాంతాల ప్రజలు దాదాపు 10,000 పైగా భక్తులు ఎంతో మహత్యం కలిగిన మహా శివుని దర్శించుకుని ఇంతవరకు ఎప్పటికీ జలం తగ్గని కోనేరును దర్శించుకుని వస్తారు. దుర్గం పైకి ఎక్కడానికి 2000 మెట్లు ఉంటాయి. అయినా పిల్లలు పెద్దలు భక్తులు మహా శివుని దర్శించుకుని తరిస్తారు.

ఇటువంటి ప్రశస్తమైన ప్రదేశంలో మన క్లబ్ డైరెక్టర్, లయన్ అవునూరు వెంకటేశ్వరరావు జన్మదిన సందర్భంగా, వారి సహకారంతో మన క్లబ్ ఆధ్వర్యంలో దాదాపు 2000 మందికి ఉచిత ప్రసాదాలు మంచినీటి సరఫరా చేయడం జరిగినట్లుగా క్లబ్ అధ్యక్షులు లయన్ గుద్దేటి జంగయ్య తెలిపారు . ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి లయన్ కాశిరెడ్డి రవీందర్ రెడ్డి, కోశాధికారి లయన్ చిలుకూరి కాశీనాథ్, లయన్ వనం శ్రీనివాసులు, లయన్ గాజుల రాజేష్, లయన్ లకుమారపు మల్లయ్య, లయన్ డాక్టర్ పి జె శ్యామ్సన్ లయన్ అవునూరు వెంకటేశ్వరరావు , లయన్ మాధవరెడ్డి, లయన్ పి. భీష్మాచారి, లయన్ చీదెల వెంకటేశ్వర్లు,లయన్ కర్ణాటి పురుషోత్తం లయన్ దినేష్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో డాక్టర్లు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందించాలి



శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్






శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది.ఈసందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ గారు మాట్లాడుతూ....ఒక్కో మెడికల్ విద్యార్థి విద్య కోసం రాష్ట్ర ప్రభుత్వం డెబ్బై లక్షలు ఖర్చు చేస్తుందన్నారు. ప్రభుత్వ నియామకాల వల్ల ప్రభుత్వ ఉద్యోగం కల్పించడం జరిగిందని, ఇంత చేసిన ప్రభుత్వానికి మంచి పేరు రావాలంటే వైద్య అధికారులు అంకితభావంతో పని చేయాలని సభాపతి తెలిపారు.విభాగాల అధిపతులు హైదరాబాద్ నుండి రోజు వచ్చి పోవడం కాకుండా స్థానికంగా ఉంటే ఎక్కువ సమయం వైద్య సేవలు అందించవచ్చని ఆయన అన్నారు.

మెడికల్ కాలేజీ అందుబాటులో ఉందని, కాలేజీ అధ్యాపకులతో పాటుగా హాస్పిటల్ హెచ్ఓడి లు కూడా తమ అనుభవాలను విద్యార్థులకు నేర్పాలని ఆయన తెలిపారు.గత ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసం వలన నిధులను పెద్ద ఎత్తున మంజూరు చేయలేకపోతున్నామని అయినప్పటికీ ఉన్నంతలో అవసరమైన మేరకు నిధులను మంజూరు చేస్తున్నామని ఆయన తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అత్యధికంగా ప్రాముఖ్యత ఇస్తున్నదని ఆయన అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రులకు అధికంగా వచ్చేది పేదలు మాత్రమేనని, దీన్ని దృష్టిలో ఉంచుకుని వైద్య అధికారులు పనిచేయాలని ఆయన సూచించారు. వికారాబాద్ చుట్టూ గ్రామాలు ఎక్కువ, ఇక్కడ వైద్యం అందకపోతే హైదరాబాద్ పోవాల్సిన పరిస్థితి ఉందని ఆయన అన్నారు.పెద్దపెద్ద జబ్బులకు పేదలు ప్రవేటు ఆసుపత్రులకు వెళ్తే ఖర్చులు తట్టుకోలేక ఆస్తులు అమ్ముకోవాల్సిన పరిస్థితులు ఉంటాయని ఆయన అన్నారు.ప్రభుత్వం పేదల కోసం ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని రకాల టెస్టులు, చికిత్సలు, ఆపరేషన్లు చేయడానికి అవసరమైన పరికరాలు, వసతులను ప్రభుత్వం కల్పిస్తుందని సభాపతి అన్నారు.ప్రభుత్వం వందలు, వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి బిల్డింగ్ లు, పరికరాలు, ఆపరేషన్ థియేటర్లు ఇతర వసతులు కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు.ప్రభుత్వం ఎంత ఖర్చు చేసినా డాక్టర్లు, సిబ్బంది నాణ్యమైన వైద్యం చేసి రోగులకు నయం జరిగితేనే సర్కారు వైద్యంపై ప్రజలకు నమ్మకం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు.

మౌళిక వసతులు కల్పించడం మా బాధ్యత అయితే మంచి చికిత్స అందించడం వైద్యుల బాధ్యత అని ఆయన అన్నారు.వికారాబాద్ మెడికల్ కాలేజీకి అనుబంధంగా ఉన్న వంద బెడ్ల వికారాబాద్ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ను 30 కోట్ల రూపాయలతో 330 బెడ్లుగా అభివృద్ధి చేయడం జరిగిందని, 50 బెడ్ల క్రిటికల్ కేర్ యూనిట్ కూడా త్వరలోనే అందుబాటులోకి రాబోతుందని ఆయన తెలిపారు.

వైద్య విద్యార్థులు అందుబాటులో ఉంటారు కాబట్టి ఇంకా మెరుగైన వైద్య సేవలు అందించవచ్చని ఆయన అన్నారు.మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ పోకుండా మన ఆసుపత్రిలోనే వైద్య సేవలు అందే విదంగా చూడాలని అధికారులకు సూచించారు.

ముఖ్యంగా యాక్సిడెంట్లు అయినప్పుడు మొదటి గంట చాలా ముఖ్యమని గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందిస్తే బతికించే అవకాశం ఉంటుందని కాబట్టి డాక్టర్లు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఇందుకు 24 గంటలు అవసరమైన సిబ్బందిని నియమించుకోవాలని ఆయన సూచించారు.

అంబులెన్స్ ఎప్పుడు కూడా వర్కింగ్ కండీషన్ లో ఉంచాలని, సమాచారం రాగానే నిమిషంలో బయల్దేరే విదంగా చూసుకోవాలని ఆయన తెలిపారు.

హాస్పిటల్ కు అవసరమైన నిధులను మంజూరు చేయిస్తానని, రోగులు హాస్పిటల్ కు బాధతో రావాలి, తిరిగి వెళ్ళేటప్పుడు నవ్వుతూ వెళ్ళే విదంగా అందరూ సేవలను అందించాలని ఆయన కాంక్షించారు. చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు విశ్వాసం కలిగే విధంగా వైద్య సేవలు అందించాలన్నారు.

ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించకుండా ప్రభుత్వ ఆస్పత్రిలో మంచి ఫలితాలు సాధించే దిశగా వైద్యాధికారులు అంకితభావంతో పని చేయాలని ఎంపీ సూచించారు. ప్రజలకు నాణ్యమైన సేవలందిస్తూ గౌరవాన్ని సంపాదించుకోవాలని వైద్యాధికారులకు సూచించారు.అంబులెన్స్ అందుబాటులో ఉండడంతో పాటు పరికరాలను కూడా సమకూర్చుకోవాలని ఆయన సూచించారు. జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ మాట్లాడుతూ... ఆసుపత్రులకు వచ్చే పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

జిల్లాలో ఎక్కడ లేని విధంగా కొడంగల్, వికారాబాద్ లలో జిల్లా ఆసుపత్రులు ఉన్నాయి కాబట్టి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఆసుపత్రిలో ఏవైనా అవసరాలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని అదేవిధంగా సిబ్బంది కొరత ఉంటే కారుణ్య నియామకాల ద్వారా ఖాళీగా ఉన్న పోస్టులను నియమించేందుకు చర్యలు తీసుకుంటానని కలెక్టర్ తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సుధాకర్ లాల్ మాట్లాడుతూ... సంకల్ప్ కార్యక్రమంలో భాగంగా మాతా శిశు సంరక్షణ సేవలు అందిస్తున్నామన్నారు. ఆసుపత్రుల్లో 100 శాతం ప్రసవాలు చేపడుతూ, నవజాత శిశువుల మరణాలు తగ్గే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎ.సుబోధ్ కుమార్, డిసిహెచ్ఓ కోఆర్డినేటర్ డాక్టర్ ఆనంద్, ఐఎంఎ జిల్లా డాక్టర్ల అసోసియేషన్ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, రెడ్ క్రాస్ జిల్లా కార్యదర్శి టి.సాయి చౌదరి, వివిధ విభాగాల డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్,మక్త డివిజన్ ల పరిధిలోని పలు కాలనీల సర్ కార్యక్రమంలో పాల్గొన్న యలమంచి ఉదయ్ కిరణ్ ..

**మియాపూర్ నీలగిరి వార్త**



: భారత ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమంలో భాగంగా, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, చైర్మన్, మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్ మియాపూర్--మక్త డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో పర్యటించి సర్ కార్యక్రమం అమలు తీరును ప్రత్యక్షంగా పర్యవేక్షించారు.మియాపూర్--మక్త డివిజన్ పరిధిలోని ప్రగతి ఎన్క్లేవ్,ఆర్బిఆర్, జనప్రియ వెస్ట్ సిటీ, ప్రజయ షెల్టర్స్, బీకే ఎంక్లేవ్, మక్త, జేపీ నగర్ కాలనీ తదితర ప్రాంతాల్లో పర్యటించిన యలమంచి ఉదయ్ కిరణ్ బీఎల్ఓలు, బీఎల్ఏలు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులతో కలిసి సర్ కార్యక్రమం పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజల నుంచి వివరాలను తెలుసుకుని, ఓటరు నమోదు మరియు ధృవీకరణ ప్రక్రియ సజావుగా కొనసాగుతున్న తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా యలమంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ ప్రతి అర్హత కలిగిన పౌరుడు తమ ఓటరు నమోదు వివరాలను తప్పనిసరిగా పరిశీలించుకోవాలని, ఓటరు జాబితాలో తమ పేరు సక్రమంగా నమోదై ఉందో లేదో నిర్ధారించుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో ప్రతి ఓటరు బాధ్యతాయుతంగా భాగస్వామి కావాలని, ఓటరు జాబితా సవరణ ప్రక్రియను నిర్లక్ష్యం చేయకుండా నిర్ణీత గడువులో పూర్తి చేసుకోవాలని పిలుపునిచ్చారు.

ప్రతి అర్హత కలిగిన ఓటరు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ నమోదు ప్రక్రియను పూర్తి చేసుకునేలా అవసరమైన మార్గనిర్దేశం, సహకారం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొని తమ వివరాలను సరిచూసుకోవడం ద్వారా ప్రజాస్వామ్య హక్కును మరింత పటిష్టంగా కాపాడుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో రావిపాటి వెంకటేశ్వరరావు , శంకర్ చారి, మహేశ్వర్, గోవర్ధన్, ఐన రెడ్డి,శ్రీకాంత్, సదానందం, గోపాల కృష్ణ, విజయలక్ష్మి, వెంకటేశ్వరరావు, రామకృష్ణ, శరత్, మధు, రాధాకృష్ణ, సతీష్, ప్రవీణ్, వంశీ, రత్నాచారి, రామ్, శశి తదితరులతో పాటు పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు, యువకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# వనస్థలిపురం ఆటోనగర్ లోని వరుణ్ మోటార్స్‌లో ఎస్ యు వి బ్రేజా కారును లాంచ్ చేసిన చెన్న గౌని శ్రీధర్ గౌడ్




**హయత్ నగర్ నీలగిరి వార్త (జూలై25):**

వనస్థలి పురం, ఆటోనగర్లో వరుణ్ మోటార్స్ షో రూమ్ లో నూతనంగా మార్కెట్లోకి తీసుకువచ్చిన ఎస్ యు వి బ్రేజా నూతన కారును టిఆర్ఎస్ పార్టీ హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు చెన్న గౌని శ్రీధర్ గౌడ్ శనివారం ముఖ్యఅతిథిగా హాజరై నిర్వాహకులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా లాంచ్ చేశారు. ఈ సందర్భంగా వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా పీచర్లను అందించినప్పుడే వారి ఆదరణ పొందగలమని ఈ సందర్భంగా నిర్వాహకులకు శ్రీధర్ గౌడ్ సూచించారు. ఆ కారులోని నూతన సాంకేతిక పీచర్ల గురించి నిర్వాహకులు ఆయనకు వివరించారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ..

ఆటోమొబైల్ దిగ్గజం మారుతి సుజుకి ప్రసిద్ధి చెందిన ఎస్ యు వి బ్రేజా నూతన వెర్షన్ ను వనస్థలిపురం ఆటోనగర్ లోని వరుణ్ మోటార్స్ లో విడుదల చేసింది. అత్యాధునిక ఫీచర్స్ తో మార్కెట్లో విడుదల చేసిన ఈ కారు కె 15 సి , టర్బో పెట్రోల్ బూస్టర్ జెడ్ . సిఎన్ జి, ఎస్- సిఎన్ జీ, ఆప్షన్ లో అందుబాటులో ఉంది. టర్బో ఇంజన్ లీటర్కు 20.47 కిలోమీటర్. పెట్రోల్ వేరియంట్. 21.09 కిలోమీటర్, ఎస్- సిఎన్జి కేజీ 26.9మైలేజ్ ఇవ్వనుంది. సిఎన్జి ట్యాంకును కారు అడుగుభాగం లో అమర్చడంతో సౌకర్యవంతమైన గూడ్స్ పేస్. ఎల్ ఈ డి. హెడ్ లాంప్స్. ఇంటీరియర్ లో 10.1 ఇంచుల స్మార్ట్ పే ప్రో ఎక్స్ ఇన్ఫో టైంమెంట్ సిస్టం, వైర్లెస్ చార్జింగ్. ఎల్ షేప్ డిఆర్ఎస్ ల తో మరింత ఆకర్షణీయంగా క నిపిస్తున్నాయి. భద్రతపరంగా భారత్ ఎన్ సిఏపి 5స్టార్ రేటింగ్ ప్రమాణాలకు అనుగుణంగా రూపొందించారు. కారు ప్రారంభం ధర 7.4 లక్షలు .11 వీలు చెల్లించి షోరూం లు లేదా ఆన్లైన్లో బుకింగ్ చేసుకోవచ్చు. నూతన మారుతీ బ్రేజా ప్రజాదరణ పొందుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

**ముఖ్యఅతిథి..ఎస్బిఐ చీఫ్ మేనేజర్ శ్వేత చేతుల మీదుగా ఆవిష్కరించారు..**

వరుణ్ మోటార్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆర్ సి రాజు.. సిజిఎం కౌశిక్.. జిఎం కృష్ణ. డీజీఎం రాము. బ్రాంచ్ మేనేజర్ అశోక్. టిఆర్ఎస్ పార్టీ హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు చెన్నగోని శ్రీధర్ గౌడ్ పార్టీ సీనియర్ నాయకులు దీపావళి శ్రవణ్ కుమార్, గుత్తా లక్ష్మారెడ్డి, దీపావళి శ్రీకాంత్, షోరూం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# ఎం పి నిధులతో 24వ వార్డులో సిమెంట్ రోడ్డు పనులు

- ప్రారంభం చేసిన బీజేపీ నాయకులు

**తాండూరు, జూలై 25 :**

ఎం పి నిధులతో పట్టణంలోని 24వ వార్డులో సిమెంట్ రోడ్డు పనులను బీజేపీ నాయకులు ప్రారంభించారు. శనివారం మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రాష్ట్ర మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సాహు శ్రీలత లక్ష్మీకాంత్ 24 వ వార్డ్ లోఎంపీ నిధుల ద్వారా ఐదు లక్షల రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించడం జరిగింది.చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలిచిన తర్వాత ఇప్పటివరకు తాండూర్ మున్సిపాలిటీకి రూ. 80 లక్షల నిధులని ఇవ్వడం జరిగిందన్నారు. దాదాపు రెండు కోట్ల నిధులు తాండూర్ అసెంబ్లీకి కేటాయించడంతో సిసి రోడ్లు వేయించడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రోడ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయంటే అవి కేంద్ర ప్రభుత్వ నిధులు ద్వారానే అన్నారు. ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజన ద్వారా, అమృత్ స్కీమ్,సి ఆర్ ఐ ఎఫ్ నిధులు, ఎన్ ఆర్ జీ హెచ్ ,ఎన్ హెచ్ నిధులు కేంద్ర ప్రభుత్వం సహకారం తో వస్తున్న నిధులు మాత్రమే అని సాహు శ్రీలత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు యు రమేష్ కుమార్ , కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్ గౌడ్ , పట్టణ అధ్యక్షుడు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ నాగారం మల్లేశం , అంతారం కిరణ్ కౌన్సిలర్, సంగారెడ్డి పాల్గొని రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించడం జరిగింది .అడిగిన వెంటనే రోడ్డు నిర్మాణ పనులకు నిధులు కేటాయించినందుకు సాహూ శ్రీలత ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.సిమెంట్ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభం చేస్తున్న శ్రీలతరోడ్డు నిర్మాణం పనుల్లో బీజేపీ, కాంగ్రెస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ పత్రాలతో భూమి అక్రమ రిజిస్ట్రేషన్ కేసు ఛేదించిన దేవునిపల్లి పోలీసులు

## ప్రధాన నిందితుడు, భార్య, మామ ముగ్గురు నిందితుల అరెస్ట్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



కేసు వివరాలు వెల్లడించిన కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్. గంభీరావుపేట నివాసి శ్రీమతి ముక్తావరం శాంత, తన భర్త ముక్తావరం వెంకటయ్య పేరుపై ఉన్న దేవునిపల్లి వార్డు పరిధిలోని కాకతీయ నగర్ కాలనీ, సర్వే నెం.210/1లో గల ప్లాట్ నెం.71 (సుమారు 200 చదరపు గజాలు)కు సంబంధించిన భూమిని నకిలీ పత్రాలు సృష్టించి, అసలు యజమాని స్థానంలో వేరే వ్యక్తిని నిలబెట్టి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు దేవునిపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ ఆదేశాల మేరకు, కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్ పర్యవేక్షణలో, కామారెడ్డి రూరల్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ మరియు దేవునిపల్లి ఎస్‌హెచ్‌ఓ రంజిత్ శాస్త్రీయ, సాంకేతిక ఆధారాలతో కేసును లోతుగా దర్యాప్తు చేశారు.

దర్యాప్తులో భాగంగా సాక్షుల వాంగ్మూలాలు, సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలోని రిజిస్ట్రేషన్ పత్రాలు, రెవెన్యూ రికార్డులు, సాంకేతిక ఆధారాలను క్షుణ్ణంగా పరిశీలించగా, ప్రధాన నిందితుడు బండారి శ్రీనివాస్ రెడ్డి ఈ కుట్రకు సూత్రధారి అని నిర్ధారణ అయింది.

ప్రధాన నిందితుడు బండారి శ్రీనివాస్ రెడ్డి తనపై ఉన్న అప్పులను తీర్చుకోవాలనే ఉద్దేశంతో ఆ భూమిని అక్రమంగా స్వాధీనం చేసుకుని విక్రయించేందుకు కుట్ర పన్నినట్లు తేలింది. ఇందులో భాగంగా తన భార్య బండారి సునీతను కొనుగోలుదారుగా చూపించి, తన మామ గున్‌రెడ్డి సంగారెడ్డిని అసలు యజమాని ముక్తావరం వెంకటయ్యగా సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో హాజరుపరిచి, తప్పుడు గుర్తింపు పత్రాలు, నకిలీ ఆధారాలతో అక్రమంగా దేవునిపల్లి వార్డు పరిధిలోని కాకతీయ నగర్ కాలనీ, సర్వే నెం.210/1లో గల ప్లాట్ నెం.71 (సుమారు 200 చదరపు గజాలు నురిజిస్ట్రేషన్ చేయించినట్లు విచారణలో వెల్లడైంది.

అనంతరం అదే భూమిని అసలు విషయాన్ని దాచిపెట్టి ఇతరులకు విక్రయించినట్లు, ఆ స్థలం పలువురి పేర్లపై వరుసగా రిజిస్ట్రేషన్ అయినట్లు పోలీసులు గుర్తించారు. శాస్త్రీయ దర్యాప్తు, సాంకేతిక ఆధారాలు, రెవెన్యూ రికార్డులు, రిజిస్ట్రేషన్ పత్రాల పరిశీలన ద్వారా నిందితుల మోసం వెలుగులోకి వచ్చింది.

విచారణలో ప్రధాన నిందితుడు తన నేరాన్ని అంగీకరించగా, క్రింది నిందితులను అరెస్ట్ చేసి న్యాయస్థానం ముందు హాజరుపరిచారు.

అరెస్టు చేసిన నిందితులు
1. బండారి శ్రీనివాస్ రెడ్డి
2. బండారి సునీత
( ఆరగొండ గ్రామం, రాజంపేట్ మండలం )
3. గున్‌రెడ్డి సంగారెడ్డి (తాడ్వాయి మండలం ఎంద్రియల్ గ్రామం )

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ మాట్లాడుతూ, భూములు లేదా స్థలాలు కొనుగోలు చేసే సమయంలో ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భూమి యాజమాన్య హక్కులు, పాత రిజిస్ట్రేషన్ చరిత్ర, రెవెన్యూ రికార్డులు, లింక్ డాక్యుమెంట్లు, ఎన్‌కంబ్రెన్స్ సర్టిఫికెట్ (ఈసీ) తదితర పత్రాలను పూర్తిగా పరిశీలించిన తర్వాతే కొనుగోలు చేయాలని తెలిపారు. విక్రేత అసలు యజమానియేనా అనే విషయాన్ని ఆధార్, ఫోటో గుర్తింపు, బయోమెట్రిక్ వివరాలు మరియు సంబంధిత అధికారుల ద్వారా నిర్ధారించుకోవాలని సూచించారు. అనుమానాస్పద లావాదేవీలు, మార్కెట్ విలువ కంటే తక్కువ ధరకు విక్రయించే భూముల విషయంలో ప్రత్యేక అప్రమత్తత అవసరమని పేర్కొన్నారు.

నకిలీ పత్రాలు సృష్టించడం, వేరే వ్యక్తిని అసలు యజమానిగా చూపించి రిజిస్ట్రేషన్ చేయించడం, ప్రజలను మోసం చేయడం వంటి నేరాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటేనే ఇటువంటి భూముల మోసాలను అరికట్టడం సాధ్యమవుతుందని, అనుమానాస్పద భూ లావాదేవీలు లేదా మోసాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా పోలీసు అధికారులకు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నాటిన ఈతమొక్కలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**







తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి ముకుంద రెడ్డి ఆదేశాల మేరకు రాఘవపూర్ గ్రామంలో ముకుందరెడ్డి ఆధ్వర్యంలో 4000 ఈతమొక్కలు నాటడం జరిగింది. ఇందులో కామారెడ్డి సొసైటీ నెంబర్ 1 గ్రూపు వారు 2000 చెట్లు సొసైటీ నెంబర్ 2 గ్రూపు వారు 2000 చెట్లు నాటడం జరిగింది.

ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటడం ఎంత ముఖ్యమో వాటి పరిరక్షణ కూడా అంతే ముఖ్యమని మరియు ఈత మొక్కలు తాటి మొక్కలు పర్యావరణానికి తోడ్పడడమే కాకుండా గీత కార్మికుల వృత్తికి జీవనోపాధి కూడా అందిస్తాయని ఆయన తెలిపారు. అలాగే కామారెడ్డి ఏపీవో అన్నపూర్ణ మాట్లాడుతూ ఒక్కొక్క మొక్కపరిరక్షణ కోసం ఐదు రూపాయలు కేటాయిస్తారు. అందరూ తమ వంతు బాధ్యతగా మొక్కల సంరక్షణకు పాటుపడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వినీల నరేష్, ట్రైనింగ్ ఏ ఈ ఏస్ అరుణ్ చంద్ర, ఎక్సైజ్ సీఐ లు సంపత్ కృష్ణ , సుందర్ సింగ్, ఎస్సైలు విక్రమ్ కుమార్, శ్రీనివాస్, రచన, పంచాయతీ సెక్రెటరీ మాధవి లత, గౌడ సంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్, జీవన్ గౌడ్ ,చంద్ర గౌడ్, నారా గౌడ్, గోపి గౌడ్, శ్రీధర్ గౌడ్ ,రమేష్ గౌడ్ ,శ్రీనివాస్ గౌడ్ మరియు సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ జాన్ ,ఫరీద్ కానిస్టేబుల్స్ మునావర్ గోరి, పవన్, బాబు, శరత్ , దినేష్ అమృత్ రెడ్డి, రాజు, శంకర్, వందన ,శిరీష తదితరులు పాల్గొన్నారు.

# 29వ డివిజన్లో ఘనంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



శుక్రవారం వరంగల్ నగరంలోని 29వ డివిజన్లో రామన్నపేట రాజీవ్ గాంధీ విగ్రహం కూడలిలో బి ఆర్ ఎస్ కోఆర్డినేటర్ తాళ్లపల్లి రమేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 29 డివిజన్ బీ ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కొడకండ్ల సదాంత్, రాచర్ల రాము, పూజారి కుమారస్వామి, గట్టు చందు, పూజారి సారంగపాణి, వడిచెర్ల ప్రసాద్, మల్వి రాజు,సూరం గోపి, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నాంపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఘనంగాపోచమ్మ బోనాలు



**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని నాంపల్లిలోని ఐదోవార్డ్ లో గల ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు అందరూ ఈరోజు పోచమ్మకు బోనాలు సమర్పించడం జరిగింది 8పిల్లలందరూ సాంప్రదాయ పద్ధతుల్లో బోనం తీసి వర్షాలు చక్కగా కురవాలని పంటలు పండాలని అందరూ క్షేమంగా ఉండాలని ఆ దేవతను కోరుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ఐదవ వార్డ్ కౌన్సిలర్ వాసాల లావణ్య శ్రీనివాస్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు ఎంత చక్కటి కార్యక్రమం చేయడం చాలా బాగుందని కౌన్సిలర్ మెచ్చుకోవడం జరిగింది.

# మానవత్వాన్ని చాటుకున్న ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

## మృతురాలి కుటుంబానికి రూ.50 వేల తక్షణ ఆర్థిక సాయం

## ఆసుపత్రి బిల్లు మాఫీ కోసం స్వయంగా రంగంలోకి దిగిన షబ్బీర్ అలీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడంలో ఎప్పుడూ ముందుండే తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. కామారెడ్డికి చెందిన నూర్ జహాన్ షేక్ గుండె సంబంధిత వ్యాధితో హైదరాబాద్‌లోని కేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందగా, ఆమె కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకుంది. చికిత్సకు సంబంధించిన మొత్తం బిల్లు రూ.3.11 లక్షలు కాగా, కుటుంబ సభ్యులు ఇప్పటికే రూ.1.80 లక్షలు చెల్లించారు. మిగిలిన బకాయిని చెల్లిస్తేనే మృతదేహాన్ని అప్పగిస్తామని ఆసుపత్రి యాజమాన్యం చెప్పడంతో, గురువారం రాత్రి సమద్ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్‌ను కలిసి తమ గోడును వినిపించారు. విషయం తెలుసుకున్న షబ్బీర్ అలీ ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయకుండా కేర్ ఆసుపత్రి సీఈఓ శశికాంత్‌కు స్వయంగా ఫోన్ చేసి, మానవతా దృక్పథంతో వ్యవహరించాలని, మిగిలిన బిల్లును పూర్తిగా మాఫీ చేయాలని లేదా కనీసం భారీ రాయితీ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే మృతురాలి కుటుంబానికి తన వ్యక్తిగత సహాయంగా రూ.50,000 తక్షణ ఆర్థిక సాయం అందజేశారు. అంతేకాకుండా, తన సిబ్బందిని వెంటనే ఆసుపత్రికి పంపించి యాజమాన్యంతో సమన్వయం చేస్తూ, ఎలాంటి జాప్యం లేకుండా మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆపదలో ఉన్న కుటుంబం కష్టాన్ని తన కష్టంగా భావించి అర్ధరాత్రి వేళలోనే స్పందించిన షబ్బీర్ అలీ మానవత్వంపై కుటుంబ సభ్యులు భావోద్వేగానికి గురై కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఆదుకునే నాయకుడిగా షబ్బీర్ అలీ మరోసారి తన ప్రత్యేకతను చాటుకున్నారు.

# నీట్ నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలి: సంధి అక్షయ్..!!

## నీట్ పేపర్ లీక్‌కు నిరసనగా రామగుండంలో బంద్..





**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి : జులై 24:**



రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో నీట్ పరీక్ష పేపర్ లీకేజీ ఘటనపై ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో చేపట్టిన విద్యాసంస్థల బంద్‌కు విశేష స్పందన లభించింది. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు బంద్‌లో పాల్గొనగా, విద్యార్థి సంఘాల నాయకులు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యూఐ జిల్లా నాయకుడు సంధి అక్షయ్ మాట్లాడుతూ, నీట్ పరీక్ష పేపర్ లీకేజీ దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును అనిశ్చితిలోకి నెట్టిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పరీక్షల నిర్వహణలో వైఫల్యం చెందిన జాతీయ పరీక్షల నిర్వహణ సంస్థ (ఎన్‌టీఏ)ను రద్దు చేసి, నీట్ పరీక్షల నిర్వహణ బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలని ఆయన కోరారు. అలాగే, ఢిల్లీలో శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. నీట్ పేపర్ లీకేజీ ఘటనల కారణంగా ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.1 కోటి చొప్పున నష్టపరిహారం ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో రాజీ పడకుండా కేంద్ర ప్రభుత్వం వెంటనే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి బైరిమల్ల దుర్గాప్రసాద్, పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మెంటం ఉదయ్ రాజ్, గంగారపు ప్రవీణ్ కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం ఎన్ఎస్‌యూఐ పోరాటం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు.

# జర్నలిస్టుల సమస్యలపై నేడు “ఛలో పార్లమెంట్

**జంతర్ మంతర్ వద్ద ఒక రోజు ధర్నా**

**పోస్టర్ ఆవిష్కరించిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ**

**జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నానబాల అర్వపల్లి**






**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి జూలై 25:**

కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాల్సిన జర్నలిస్టుల సమస్యల పై ఈ నెల 27వ తేదీన ఛలో పార్లమెంట్ కార్యక్రమం చేపడుతున్నట్లు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా నాయకులు వెల్లడించారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో వాల్ పోస్టర్ ఆవిష్కరించారు ఆవిష్కరించారు. ఫెడరేషన్ అధ్యక్షులు నానబాల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి అర్వపల్లి నగేష్ లు మాట్లాడుతూ పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరుతున్నందున దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించాలని కోరుతూ ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. జర్నలిస్టుల రైల్వే రాయితీ పాస్ ల పునరుద్దరణ, జర్నలిస్టుల రక్షణకు పార్లమెంట్ లో ప్రత్యేక చట్టం చేయడం, రిటైర్డ్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ పథకం, జాతీయ మీడియా కమీషన్ ఏర్పాటు, ఎలక్ట్రానిక్ మీడియా, డిజిటల్ మీడియాకు చట్టబద్దత వంటి డిమాండ్ల ను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ డిమాండ్ల సాధనకై 27న ఢిల్లీలోని పార్లమెంట్ (జంతర్ మంతర్) వద్ద ఒక రోజు ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా జర్నలిస్టులకు రైలు ప్రయాణ చార్జీల్లో 50 శాతం రాయితీ కల్పిస్తూ, దాదాపు పదిహేనేళ్ళ పాటు కొనసాగిన రైల్వే రాయితీని కేంద్ర ప్రభుత్వం కోవిడ్ సందర్భంగా నిలిపివేసిందని, ఈ సదుపాయాన్ని తిరిగి పునరుద్దరించకపోవడంతో దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. జర్నలిస్టుల రైల్వే రాయితీ పాసులను పునరుద్దరించాలని వారు డిమాండ్ చేశారు. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్థానంలో “నేషనల్ మీడియా కమీషన్” ఏర్పాటు చేయాలని వారు కోరారు. అదేవిధంగా వివిధ రాష్ట్రాలలో అనేకమంది రిటైర్డ్, సీనియర్ జర్నలిస్టులకు ఎటువంటి ఆదాయ వనరులు లేక ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయయని, కొన్ని రాష్ట్రాలలో రిటైర్డ్ జర్నలిస్టులకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షన్ స్కీం అమలు చేస్తున్నప్పటికి జాతీయ స్థాయిలో పెన్షన్ స్కీం లేకపోవడం వల్ల మిగతా రాష్ట్రాలలో ఈ స్కీం అమలుకావడంలేదని, అందుకే దేశవ్యాప్తంగా ఒకే పెన్షన్ విధానం ఉండేలా “జాతీయ పెన్షన్ పథకం” అమలు చేయాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు, హత్యలు, అక్రమ కేసులు వంటి వాటిని అరికట్టేందుకు పార్లమెంట్ లో “జర్నలిస్టుల రక్షణ చట్టం” తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియాలకు పూర్తి స్థాయిలో చట్టబద్దత కల్పించాలని అన్నారు. పాత్రికేయ సంఘాలకు, జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీలకు ప్రభుత్వ భూముల కేటాయింపును నిరాకరిస్తూ, సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును సమీక్షించి, దేశవ్యాప్తంగా పాత్రికేయులకు ఇళ్ళస్థలాలు కేటాయించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ డిమాండ్ల సాధనకై 27న జరిగే “ఛలో పార్లమెంట్” కార్యక్రమంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి జర్నలిస్టులు, టీడబ్ల్యూజేఎఫ్ బాధ్యులు పాల్గొంటారన్నారు. ధర్నా అనంతరం పలువురు కేంద్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులను కలిసి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ మీడియా సమావేశంలో టిడబ్ల్యూజేఎఫ్ హెచ్-2843 జిల్లా కోశాధికారి వేములకొండ రమేష్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ నల్లా రాకేష్ రెడ్డి, సామ్రాట్ గుప్తా, కిరణ్, టీబీజేఏ జిల్లా కార్యదర్శి కాసోజు శ్రీధర్, వీడియో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్ష అమరబోయిన ఉపేందర్, లీగల్ అడ్వైజర్ పసుపులేటి శ్రీనివాస్, నగర అధ్యక్షులు ఎలుగోటి వెంకట్, కార్యదర్శి కప్పల మధు గౌడ్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంతోటి శ్రీనివాస్, గుజ్జు గోపాలకృష్ణ, యాంకర్ కీర్తి, దుబ్బాక శ్రీను, ఎలిసెట్టి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంక్ సేవలు అభినందనీయం...



**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి**

మందమర్రి ఏరియా జీ.ఎం ఎన్.రాధాకృష్ణను గురువారం ఎస్.బీ.ఐ యాపల్ బ్రాంచ్ నూతన మేనేజర్ బి.కళారామన్ సన్మానించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బి.కళారామన్ జనరల్ మేనేజర్ కార్యాలయంలో రాధాకృష్ణను మర్యాదపూర్వకంగా కలిశారు. జీఎం రాధాకృష్ణకు బి.కళారామన్ పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ సింగరేణి సంస్థకు, మందమర్రి ఏరియాలోని యాపల్ ఎస్.బీ.ఐ శాఖకు ఎన్నో సంవత్సరాలుగా విడదీయరాని అవినాభావ సంబంధం ఉందన్నారు. కార్పొరేట్ స్థాయి నుంచి బ్యాంకు యాజమాన్యంతో ఉన్న మంచి అనుబంధం వల్ల కార్మికులకు మెరుగైన సేవలందుతున్నాయని తెలిపారు. ఇదే స్నేహపూర్వక వాతావరణంతో కూడిన సంబంధాలు మున్ముందు కూడా ఇలాగే కొనసాగాలని, సంస్థకు మరియు సింగరేణి కార్మికులకు బ్యాంకు సేవలు నిరంతరం అందుబాటులో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దమండవలో ఓటరు నమోదు ప్రక్రియ వేగవంతం



**ముదిగొండ , నీలగిరి వార్త జూలై 25:**

ముదిగొండ మండలంలోని పెద్దమండవ గ్రామంలో బూత్ నంబర్లు 53, 54, 55 పరిధిలో ఓటరు నమోదు ప్రక్రియను మండల సహాయ ఎన్నికల నమోదు అధికారి భూక్యా ధర్మ నాయక్ పరిశీలించారు. ఇంటింటికీ నిర్వహిస్తున్న నమోదు పనుల పురోగతిని ఆయన సమీక్షించి, త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.గ్రామంలో ఇప్పటికే 90 శాతం ఓటరు నమోదు పూర్తయిందని, మిగిలిన 10 శాతం పనులను మరో రెండు రోజుల్లో పూర్తి చేస్తామని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగు వేణు, గ్రామ సర్పంచ్ లంకెల కోటిరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రాంతీయ పర్యవేక్షకుడు కుక్కల రాంబాబు, వ్యవసాయ మార్కెట్ ఉపాధ్యక్షుడు మాట్కేపల్లి తిరుపతిరావు, కుక్కల వెంగళరావు, బూత్ స్థాయి ప్రతినిధులు, బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు. అధికారులు ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.

## టీజేఏ 12వ వార్షికోత్సవాన్ని సేవా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించిన జర్నలిస్టులు

### సమాజ సేవే జర్నలిజం పరమావధి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీజేఏ) 12వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని కామారెడ్డిలో ఎన్ యూ జే (ఐ) అనుబంధంగా వున్న టి జే ఏ జర్నలిస్టులు సేవా కార్యక్రమాలతో వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు సడక్ సునీల్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కటింగ్తో వేడుక లను పరిమితం చేయకుండా, విద్యార్థులు, రోగులకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టి సామాజిక బాధ్యతను చాటిచెప్పారు. మొదట ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్లో టీజేఏ 12వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి సభ్యులు పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. సమాజానికి నిజాలను చేరవేయడం పాత్రికేయుల భాద్యత. అనంతరం దేవున్ పల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎన్యూజే(ఐ) జాతీయ ఉపాధ్యక్షుడు ఉక్కల్కర్ రాజేందర్ నాథ్ మాట్లాడుతూ, జర్నలిజం అనేది కేవలం వార్తలు రాయడం మాత్రమే కాదని, సమాజానికి నిజాలను చేరవేయడం, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడం, ప్రజాస్వామ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషించడం జర్నలిస్టుల బాధ్యత అని అన్నారు. విద్యార్థులు నిజాయితీ, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతతో ఎదగాలని, మంచి పుస్తకాలు చదివే అలవాటు పెంపొందించుకోవాలని సూచించారు.

అనంతరం కామారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన టీజేఏ సభ్యులు అక్కడ చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేసి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. రోగులను పరామర్శిస్తూ వారికి ధైర్యం చెప్పారు.

ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ, సమాజానికి సేవ చేయడమే జర్నలిస్టుల అసలు లక్ష్యమని, వార్తలతో పాటు సేవా కార్యక్రమాల్లోనూ ముందుండాలని పేర్కొన్నారు. తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ భవిష్యత్తులో కూడా విద్య, ఆరోగ్యం, సామాజిక సేవలకు సంబంధించిన మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎన్ యూ జే (ఐ) కార్యవర్గ సభ్యుడు డి. రాజలింగం, టి జే ఏ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల నీలకంఠం, టి జే ఏ ప్రతినిధులు శ్రీధర్, సుందర్, శ్రీనివాస్ రావు, గోవర్ధన్, అమృత్ రావు, అరవింద్, మోహన్, నవీన్, మారుతి, సాయులు, రాజేందర్ రావు, ఫర్వేజ్, ఎల్లన్న, నక్క సిద్ధిరాములు, వినోద్, టి. సాయులు, యాదన్న, రేణుకుమార్ తో పాటు తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులు, పలు విద్యార్థి సంఘాల నేతలు, దేవుని పల్లి జడ్పిహెచ్ ఎస్ పాఠశాల హెచ్ ఎం. గంగా కిషన్, విద్యార్థులు, జిల్లా ఆసుపత్రి ఆర్ ఎం ఓ డాక్టర్. రవీందర్ గౌడ్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి. విజయ్ సేన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన బల్దియా కమిషనర్ టి. వెంకన్న.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ టి.వెంకన్న శనివారం హన్మకొండ లోని న్యాయస్థానముల సముదాయం లో తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి. విజయ్ సేన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

## ఎంపీకి బహిరంగ క్షమాపణ చెప్పాలి - పైడిమల్ల నర్సింగ్..



**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి**

ఎంపీ వంశీకృష్ణకు బహిరంగ క్షమాపణ చెప్పాలని మంచిర్యాల జిల్లా ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు పైడిమల్ల నర్సింగ్ డిమాండ్ చేశారు. గురువారం మందమర్రి పట్టణ ప్రెస్ క్లబ్ వేదికగా ఏర్పాటు చేసిన సమావేశంలో నర్సింగ్ మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు వంశీకృష్ణ దండేపల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పిల్లలకు విశాఖ ట్రస్ట్ ద్వారా స్కూల్ బ్యాగ్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారని అన్నారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు వస్తున్న సందర్భంలో ఎంపీకి దండేపల్లి మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వ్యతిరేకంగా నినాదాలు చేయడం అక్కడ ఫ్లెక్సీలు చించి వేయడం, అవమానపరిచే తీరును మంచిర్యాల జిల్లా ఎస్సీ సెల్ విభాగం నుండి ఖండిస్తున్నట్లు తెలిపారు. నాడు జరిగిన కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం కాదని విశాఖ ట్రస్ట్ ద్వారా చేసిన సేవ కార్యక్రమం అన్నారు. గడ్డం సోదరులు అధికారంలో ఉన్న లేకపోయినా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దండేపల్లి మండలంలోని అంబేద్కర్ సంఘం నాయకుల అధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. అంబేద్కర్ సంఘం అంటే అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఉండాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులే అంబేద్కర్ సంఘం ముసుగులో సంఘం కండువాలు కప్పుకొని అంబేద్కర్ సంఘం అంటూ చెప్పుకొని దళిత ఎంపీ వంశీకృష్ణను హెచ్చరించడం తప్పుబడుతూ ఆత్మవిమర్శ చేసుకోవాలని అన్నారు. మంచిర్యాల జిల్లా పర్యటనకు కేటీఆర్ రావడం జరిగిందని తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన వ్యక్తులను ఎందుకు అడ్డుకోలేదని ప్రశ్నించారు. సొంత కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఎంపీని అవమానపరిచే విధంగా అడ్డుకోవడం ఏమిటని ప్రశ్నించారు. ఎంపీ వంశీకృష్ణకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘీ సంతోష్, కనకం రాజు, మద్దెల విజయ్, సుద్దాల రాజ్ కుమార్, సోమారపు సామ్యూల్ జుమ్మిడి విశ్వనాథ్, దుర్గ మల్లయ్య, తుంగ పిండి విజయ్, గడ్డం శ్రీనివాస్, చిప్పకుర్తి శశిధర్, కంది ప్రదీప్, రెడ్డి రాజుల సాయికిరణ్ పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన శ్రీరామచంద్రుడి హృదయ కలశం తాకాలి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



స్థానిక హరిత సర్కిల్ హనంకొండ వికాస తరంగిణి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన జీయర్ స్వామి వారి మంగళషాషనాలతో జగదాచార్య స్వామి వారి తిరునక్ష త్ర ఉత్సవాల్లో భాగంగా సస్తంగ్ నిర్వహణ మరియు శ్రీరామ హృదయ కలశం గ్రామంలో ఉన్న ఆలయ అర్చకులు ఆలయ కమిటీ చైర్మన్ వారి బృందం ఆధ్వర్యంలో గ్రామంలో ఇంటి నుండి ఒక బియ్యం గింజ ఆలయానికి తేవడంఅక్కడ ఆధ్యాత్మిక శోభా ప్రవచనాలు, పారాయ నాలు ఉంటాయాన్ని ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బచ్చు. రాధాకృష్ణ ప్రతి ఒక్కరు శ్రీరామ హృదయ కలశం చేతులతో తాకి హృదయానికి హత్తుకోవాలని దేవాది దేవుడు శ్రీరాముడి లక్షణాలు గుణవంతుడు, వీర్యవంతుడు,ధర్మాత్ముడు, కృతజ్ఞతాభావం గలవాడు, సత్యవాక్యుడు శ్రీరాముని ముఖ్యమైన గుణాలుధర్మం ఎల్లప్పుడూ ధర్మ మార్గంలో నడవడం సత్యం ఎప్పుడూ నిజమే పలకడం వినయం ఎంత బలవంతుడైనా గర్వం లేకపోవడం సహనం కష్టాలను ఓపికతో ఎదుర్కోవడం దయ అందరిపట్ల కరుణ చూపడం శ్రీరాముడికి జీవితంలోని ఘట్టాల గురించి మీకు కావాలంటే గుణవంతుడు వీర్యవంతుడు ధర్మాత్ముడు కృతజ్ఞతాభావం కలిగినవాడు సత్యం పలికేవాడు దృఢమైన సంకల్పం కలిగినవాడు చారిత్రము కలిగినవాడు, అన్ని ప్రాణుల మంచి కోరేవాడు, విద్యావంతుడు సమర్థుడు, ఎన్నిసార్లు చూసినా ఇంకా చూడాలనిపించేంతటి సౌందర్యము కలిగినవాడు, ధైర్యవంతుడు క్రోధాన్ని జయించినవాడు, తేజస్సు కలిగినవాడు, ఎదుటివారిలో మంచిని చూసేవాడు అవసరమైనప్పుడు కోపాన్ని తెచ్చుకోగలిగినవాడు. ఈ పదహారు గుణాలు కలిగినవాడే సంపూర్ణ మానవుడని రుజువు చేసి చూపించిన ఆ మహామానవుడు దేవాది దేవుడు శ్రీరాముడు ఇట్టి లక్షణాల కళ మనము ఆ దేవుడి లక్షణాలు మనకి కలిగి అలా ప్రవర్తించాలని అపుడే ఆ శ్రీరాముడి కృప కటాక్షం మనకి మన కుటుంబానికి కలుగుతుందని అధ్యక్షులు రాధాకృష్ణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో నర్సంపేట వికాస తరంగిణి బాధ్యులు, ధర్మారం, తిరుమలాయపాలెం, హనంకొండ, వరంగల్, కాజిపేట, మాచపూర్, ఆత్మకూర్ వికాస తరంగిని సభ్యులు మహిళలు పాల్గొన్నారు ఇట్టి కార్యకర్తలు మండలాల్లోని గ్రామాలు తొంబ్బయ్ రోజులు తెలంగాణ ప్రాంతం అంత జరుగుతాయాని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని దైవకృప చేసుకోవాలని ఇట్టి కార్యక్రమం జీయర్ స్వామి వారి సంఖల్పం అని సర్వేజనా సుఖీనోభవంతు అని మంగళషాశనాలు కలగాలని కోరారు.

## తొలి ఏకాదశి సందర్భంగా శ్రీ బాలనగర వెంకటేశ్వర స్వామి దేవాలయంలో.

### శ్రీ శ్రీనివాస పద్మావతి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో లడ్డూలు పంపిణీ చేసిన మాజీ కార్పొరేటర్ గందె కల్పన నవీన్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రీతి పాత్రమైన లడ్డూ ప్రసాద ఉచిత వితరణ ఈ ఏకాదశి రోజు నా చేతులమీదుగా చేయడం ఆనందంగా ఉందని మాజీ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ అన్నారు.శ్రీ శ్రీనివాస పద్మావతీ సేవా ట్రస్ట్ ఆధ్వర్యం లో శనివారం ఏకాదశి సందర్భంగా బాల నగర వెంకటేశ్వర స్వామి దేవాలయం బయట ఉచిత లడ్డూ ప్రసాద వితరణ కార్యక్రమాన్ని కల్పన నవీన్ ప్రారంభించారు. ఈ ట్రస్ట్ లో తాను కూడా ఒక సభ్యురాలు కావడం సంతోషంగా ఉందని అన్నారు.ఈ ట్రస్ట్ ఆధ్వర్యం లో ఏకాదశి రోజున గీతా భవన్ లో, సెకండ్ బ్యాంకు కాలనీ బాలాజీ టెంపుల్ లో,టీచర్స్ కాలనీ వెంకటేశ్వరాలయం లో, ఎల్లమ్మ బజార్ లోని కొత్తగుడి,రామానుజ కూటం లో, బట్టల బజార్ లోని బాల నగర వెంకటేశ్వర ఆలయం బయట సుమారు 3000 లడ్డూలను పంపిణీ చేయడం జరిగింది. ట్రస్ట్ ఆధ్వర్యం లో గోవింద రాజుల గుట్ట వద్ద గిరి ప్రదక్షణ సమయం లో లడ్డూ ప్రసాద వితరణ తో పాటు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# చెత్త సేకరణ నుంచి నగర సుందరీకరణ వరకు

## కమిషనర్ వెంకన్న క్షేత్రస్థాయి తనిఖీలు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి. వెంకన్న శనివారం 26వ డివిజన్‌లోని చార్‌బోలి ప్రాంతంలో ఆకస్మికంగా పర్యటించి పారిశుద్ధ్య నిర్వహణను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మోడల్ డివిజన్‌గా అభివృద్ధి చేస్తున్న నేపథ్యంలో ఇంటింటికీ వెళ్లి ప్రజలతో నేరుగా మాట్లాడారు. చెత్త సేకరణ వాహనం నిర్ణీత సమయానికి వస్తుందా, తడి–పొడి చెత్తను వేర్వేరుగా అందిస్తున్నారా, కంపార్ట్‌మెంట్‌ల వారీగా చెత్త సేకరణ జరుగుతోందా అనే అంశాలను తెలుసుకున్నారు. అనంతరం నర్సంపేట గ్రాండ్ ఎంట్రెన్స్, ఖమ్మం గ్రాండ్ ఎంట్రెన్స్ ప్రాంతాలను సందర్శించిన కమిషనర్, సివిల్ పనులు పూర్తయినందున వెంటనే ఫినిషింగ్, హార్టికల్చర్, సుందరీకరణ పనులను పూర్తి చేసి నగర ప్రవేశ మార్గాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు.

అలంకార మొక్కలతో పచ్చదనాన్ని పెంపొందించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

సెంట్రల్ మీడియన్‌లలో ఎప్పటికప్పుడు కలుపు మొక్కలు తొలగిస్తూ, అలంకరంగా ఉండేలా నిత్యం పర్యవేక్షించాలని సూచించారు.

ఎంజీఎం ఆసుపత్రి ఎదురుగా స్వీపింగ్ మిషన్‌తో చేపడుతున్న రహదారి శుభ్రత పనులను పరిశీలించిన కమిషనర్, యంత్రాలను సమర్థవంతంగా వినియోగించి ప్రధాన రహదారులను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు.

ప్రత్యేక ఇంటెన్సివ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియపై కమిషనర్ ఆరా ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఓటరు నమోదు ఫారాల పంపిణీ, స్వీకరణ, డిజిటలైజేషన్ ప్రక్రియను కమిషనర్ వెంకన్న క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఫారాలు అందజేశారా, డిజిటలైజేషన్ ఏ దశలో ఉందనే వివరాలను నగర ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నగర ప్రజలకు కమిషనర్, ఎస్ఐఆర్ ఫారాలను ఆగస్టు 3వ తేదీలోపు తప్పనిసరిగా సమర్పించాలని, చివరి తేదీ వరకు వేచి చూడకుండా వీలైనంత త్వరగా అందజేసి ఓటరు జాబితా సవరణ ప్రక్రియకు అధికారులకు సహకరించాలని కోరారు.

ఈ తనిఖీల్లో కమిషనర్ వెంట సీఎంహెచ్‌వో డాక్టర్ రాజారెడ్డి, సీహెచ్ఎన్‌హెచ్ డాక్టర్ రాజేష్, శానిటరీ సూపర్వైజర్లు గోల్కొండ శ్రీను, భాస్కర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యానికి తావివ్వొద్దు

## విభాగాల వారీగా పెండింగ్ అంశాలపై అదనపు కమిషనర్ ఈసంపల్లి జోనా సమీక్ష



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ జీడబ్ల్యూఎంసీ అదనపు కమిషనర్ ఈసంపల్లి జోనా శనివారం కార్యాలయంలోని తన ఛాంబర్‌లో వివిధ విభాగాల పర్యవేక్షకులు, సెక్షన్ హెడ్‌లు, న్యాయాధికారితో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా వివిధ విభాగాల్లో పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి ఫిర్యాదులు, ఆర్‌టీఐ దరఖాస్తులు, కోర్టు కేసులు, ఇతర పెండింగ్ ఫైళ్ల పురోగతిని సమీక్షించారు. పెండింగ్ అంశాలను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆదేశించారు. కోర్టు కేసులు, ఆర్‌టీఐ దరఖాస్తుల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకుండా సంబంధిత విభాగాలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని సూచించారు.

ఈ సమావేశంలో బల్దియా న్యాయాధికారి శ్రీనివాస్, పర్యవేక్షకులు సంతోష్, ఆనంద్ కుమార్, దేవేందర్, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విజయసేనారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన. వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్.



వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపిఎస్ శనివారం వరంగల్ ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విజయసేనారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేయనైనది.

# 29వ డివిజన్లో ఘనంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

శుక్రవారం వరంగల్ నగరంలోని 29వ డివిజన్లో రామన్నపేట రాజీవ్ గాంధీ విగ్రహం కూడలిలో బి ఆర్ ఎస్ కోఆర్డినేటర్ తాళ్లపల్లి రమేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 29 డివిజన్ బీ ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కొడకండ్ల సదాంత్, రాచర్ల రాము, పూజారి కుమారస్వామి, గట్టు చందు, పూజారి సారంగపాణి, వడిచెర్ల ప్రసాద్, మల్వి రాజు,సూరం గోపి, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉర్సు శ్రీ బీరన్న దేవాలయంలో అంగరంగ వైభవంగా ప్రారంభమైన బోనాల పండుగ వేడుకలు.

## వేడుకల్లో పాల్గొన్న మంత్రి కొండ సురేఖ, మాజీ మేయర్ గుండు సుధారాణి.





వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ నగరంలోని ఉర్సు కరీమాబాద్ కురుమ కులస్తుల అరాధ్యదైవం అయినా బీరన్న బోనాల పండుగ అట్టహాసంగా ప్రారంభమైంది వేడుకల్లో భారీ సంఖ్యలో కురుమ కులస్తులు మహిళలు బోనాలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కళాకారుల విన్యాసాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో దేవాదాయ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, మాజీ నగర మేయర్ గుండు సుధారాణి పాల్గొని బోనాలను నెత్తిన ఎత్తుకొని వేడుకల్లో అందరిని ఉత్సాహపరిచారు.

ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల ప్రముఖులు ప్రముఖ వ్యాపారస్తులు నగర ప్రజలు పాల్గొన్నారు.

# తొలి ఏకాదశి సందర్భంగా ఉర్సు శ్రీ బీరన్న స్వామి దేవాలయంలో

## స్వామివారికి పట్టు వస్త్రాలతో పాటు అభిషేకం నిర్వహించిన మాజీ కార్పొరేటర్, దేవాలయ చైర్మన్ మరుపల్ల రవి దంపతులు.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



తొలి ఏకాదశి మహా పర్వదినమున ఉర్సు శ్రీ బీరన్నస్వామి దేవాలయంలో ఉర్సు కురుమ కుల పెద్ద దేవాలయ చైర్మన్ మరుపల్ల రవి భాగ్యలక్ష్మి దంపతులు అభిషేకం నిర్వహించినారు శనివారం రోజున ఉర్సు కుల పెద్ద అయిన మరుపల్ల రవి ఇంటి నుండి పట్టు వస్త్రాలు పూలదండలతో డోల్లతోబయల్దేరి పురవీధుల గుండా తిరుగుతూ దేవాలయమునకు చేరుకున్నారు దేవాలయంలో బీ రన్న స్వామికి కామరాతికి అక్క మహంకాళికి పురోహితుడు బలబద్ర భాస్కర్ మంత్రోత్సవం గావించగా మరుపల్లరవి భాగ్యలక్ష్మి దంపతులు బీ రన్న స్వామి కా మరాతి అక్క మహంకాళి దేవతలకు అభిషేకం నిర్వహించి దేవతలకు నూతన వస్త్రములు కట్టినారు ఈ అభిషేక కార్యక్రమంలో కుల పెద్దలు మరుపల్ల రవి, కాళేశ్వర్ కుమారస్వామి, ఈశ్వర్ ప్రసాద్, కురుమ సంఘం నాయకులు ఏర కోటేశ్వర్, కోరే సాంబమూర్తి, మరుపల్ల శివ, చీర భరత్, ధర్మకర్తలు మిరియాల కుమారస్వామి, మండల ప్రమీల, మరుపల్ల గౌతం, కొలుపుల కోటేశ్వర్ లు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన సందర్భంగా.

## మాజీ కార్పొరేటర్లు మరుపల్ల రవి, భాగ్యలక్ష్మి దంపతులు ఆధ్వర్యంలో దేవయాగం.


వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



తెలంగాణ ప్రాంత ప్రజలకు మరింత సేవ చేయడానికి ఉన్నతమైన పదవులలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ యువకిశోరం యువతకు దిక్సూచి అయిన కల్వకుంట్ల తారక రామారావు రాణించడానికి భగవంతుని కృప కలగాలని 40 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు శుక్రవారం రోజున కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన సందర్భంగా ఉర్సు ఆర్య సమాజం మందిరంలో మాజీ కార్పొరేటర్లు మరుపల్ల రవి భాగ్యలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో దేవయాగం నిర్వహించినారు మరుపల్ల రవి మాట్లాడుతూ నేటి కాంగ్రెస్ పాలనను అంతమొందించడానికి కేటీఆర్ గారికి ఆ భగవంతుడు శక్తి సామర్థ్యాలు ప్రసాదించాలని దేవుని కోరుకున్నామన్నారు ప్రజలందరూ కేటీఆర్ గారు రాజకీయంగా వివరిస్తున్న తీరును మెచ్చుకుంటున్నారని అటువంటి సేవ చేసే వ్యక్తి సంపూర్ణ ఆరోగ్యంతో ఉండి ప్రజలకు సేవ చేసే భాగ్యం కలగాలని మరుపల్ల రవి అన్నారు ఆర్య సమాజం మంత్రి గుడిమల్ల వేద ప్రకాష్ శ్రీనివాసు లు మంత్రోచ్ఛరణ గా వించినారు ప్రజలకు పండ్లను పంచి పెట్టినారు ఇట్టి దేవయాగం కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు వనం కుమార్ మరుపల్ల గౌతం పోలేపాక రాజన్ బాబు శెట్టి మోహన్ మండల హరీష్ గోనె మధు కళ్యాణపు వెంకటేశ్వర్లు సాదుల రంజిత్ మండల రాములు కొలుపుల చంద్రకళ కోడంపద్మ కెంచ పద్మ అన్న శ్రీనివాస్ వెంగళ రాజనర్సు చీర రమేష్ కుండే సదానందం కోరే సాంబమూర్తి భౌరిశెట్టి సదానందం క్యాతం రాజేందర్ నరిగే సదానందం గౌడ కోటేశ్వర్ కొలిపాక కుమారస్వామి మండల శివరాం ముక్కెర నాగార్జున వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# నాంపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఘనంగాపోచమ్మ బోనాలు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని నాంపల్లిలోని ఐదోవార్డ్ లో గల ప్రభుత్వ ఎా ం. శా ల ల ఉ పా ధ ్యా య ం ు ు నీ ఉ పా ధ ్యా య ు ు ల ు విద్యార్థులు అందరూ ఈరోజు పోచమ్మకు బోనాలు సమర్పించడం జరిగింది 8పిల్లలందరూ సాంప్రదాయ పద్ధతుల్లో బోనం తీసి వర్షాలు చక్కగా కురవాలని పంటలు పండాలని అందరూ క్షేమంగా ఉండాలని ఆ దేవతను కోరుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ఐదవ వార్డ్ కౌన్సిలర్ వాసాల లావణ్య శ్రీనివాస్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు ఎంత చక్కటి కార్యక్రమం చేయడం చాలా బాగుందని కౌన్సిలర్ మెచ్చుకోవడం జరిగింది.